teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 366 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 10 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర పరిధిలోని న్యాయవాదులే జ్యుడీషియల్ సర్వీసెస్ కు అర్హులు

### సివిల్ జడ్జి-జూనియర్ డివిజన్ పోస్టులకు అర్హతను స్పష్టం చేసిన హైకోర్టు



హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పరిధిలోని కోర్టుల్లో ప్రాక్టీస్ చేసే న్యాయవాదులే రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసెస్ (సివిల్ జడ్జి-జూనియర్ డివిజన్) పోస్టులకు అర్హులని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెస్ రూల్స్-2023ను సమర్థిస్తూ ఇటీవల ఆదేశాలు వెలువరించింది. తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెసలోని రూల్ 2 (కే), రూల్ 5.2 (ఏ) చట్ట విరుద్ధంగా ఉన్నాయని వాటిని కొట్టేయాలని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం తెలంగాణ జ్యుడీషియల్ సర్వీసెస్ రూల్స్‌ను సమర్థిస్తూ పిటిషన్లను కొట్టేసింది.

భారతీయులకు బంగారం అంటే అమితమైన మోజు. మన దగ్గర గోల్డ్ అంటే ఆభరణాలు మాత్రమే కాక అత్యవసర సమయంలో పెట్టుబడిగా కూడా పనికి వస్తుంది. చేతిలో రూపాయి లేనప్పుడు ఒంటి మీద ఉన్న బంగారమే మనల్ని ఆదుకుంటుంది. గోల్డ్ తీసుకెళ్లి బ్యాంకులు, ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం వంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థల్లో తాకట్టు పెట్టి లోన్ తీసుకుంటాం. అయితే బంగారం మీద లోన్ ఇచ్చే అంశంలో బ్యాంకుల కన్నా ప్రైవేట్ సంస్థలే కాస్త అధిక మొత్తంలో డబ్బులు ఇస్తాయి. అయితే ఇంట్రెస్ట్ రేట్ కూడా భారీగానే ఉంటుంది. పైగా ప్రతి నెలా వడ్డీ కట్టాలి. లేట్ అయితే ఛార్జీలు పెరుగుతాయి. అన్నింటికి తోడు నిర్ణీత కాలంలోపు బంగారాన్ని విడిపించుకోకపోతే వేలం వేస్తారు. ఇక నేటి కాలంలో చాలా మంది బ్యాంకుల్లో కన్నా ముత్తూట్, మణప్పురంలోనే గోల్డ్ లోన్స్ తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ వీటికి కీలక సూచనలు చేసింది.




# గీత దాటొద్దు

### ముత్తూట్, మణప్పురం, నాన్ బ్యాంకింగ్ సంస్థలకు ఆర్బీఐ ఆదేశాలు

రూ.20 వేలకు మించి నగదును ఇస్తే కఠిన చర్యలు

income టాక్స్ యాక్ట్ రూల్స్ ప్రకారం ఆదేశాలు జారీ

నాన్ బ్యాంకింగ్ సంస్థల ఇష్టారాజ్యానికి ఆర్బీఐ చెక్..?




తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): ముత్తూట్, మణప్పురం వంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు మంజూరు చేసే బంగారం లోన్‌కు సంబంధించి ఆర్బీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం ఆయా సంస్థలు గోల్డ్‌పై రూ.20 వేలకు మించి నగదును కస్టమర్లకు ఇవ్వకూడదు. అంటే రూ.20 వేలకు మించి గోల్డ్ లోన్ నగదును చేతికి అందించకూడదని ఎన్‌బీఎఫ్‌సీలకు ఆదేశాలిచ్చింది. రూ.20 వేల లిమిట్ దాటినట్లయితే ఆ లోన్ అమౌంట్‌ను

మిగతా 2 లో

## క్యూఆర్ కోడ్ స్కాన్‌తో ఓటరు వివరాలు

### ఓటరర్ స్లిప్ లు అందానివారికి ఇదో అవకాశం




దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మూడు దశల పోలింగ్ పూర్తవగా మే 13వ తేదీన నాలుగో దశ పోలింగ్ జరగనుంది. ఈ దశలోనే తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు కూడా పోలింగ్ జరుగుతోంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): ఈవీఎంల తరలింపు, పోలింగ్ స్టేషన్ల వద్ద సెక్యూరిటీని పెంచడంలాంటివి శరవేగంగా జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఓటర్లకు స్లిప్ లు అందించేందుకు బీఎల్వో అధికారులు కృషిచేస్తున్నారు. అయితే కొంతమందికి స్లిప్స్

మిగతా 2 లో



## బీజేపీ వాళ్లు మనకు సాంప్రదాయాలు నేర్పాలా

### మన తాతలు రామనవమి చేయలేదా

బీజేపీకి ఎన్నికలప్పుడే రాముడు గుర్తొస్తాడు

దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి

బీజేపీ, బీఆర్ఎస్ లపై మండిపడ్డ రేవంత్ రెడ్డి


తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్) బీజేపీకి ఎన్నికలప్పుడే రాముడు గుర్తొస్తాడని, మన తాతలు రామనవమి చేయలేదా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ వాళ్లు మనకు సాంప్రదాయాలు నేర్పాలా అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణకు గాడిద గుడ్డునిచ్చిన బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాల్సిందేనని పిలుపునిచ్చారు. నర్సాపూర్ జన జాతర సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. ఓడిపోయిన కేసీఆర్ ఏదేదో

మిగతా 2 లో

## అదానీ కోసమే నరేంద్ర మోడీ పెద్ద నోట్ల రద్దు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

అదానీ కోసమే దేశంలో పెద్ద నోట్లను నరేంద్ర మోడీ రద్దు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రచారంలో భాగంగా ఇవాళ మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బడుగు బలహీనవర్గాలు, పేదలందరికీ భారత రాజ్యాంగం రక్షణ కల్పిస్తోందని తెలిపారు.



మెదక్, మే 09 (తీన్మార్ న్యూస్): రాజ్యాంగం ఏర్పాటు కాకముందే పేదలు, అట్టడుగువర్గాల వారికి హక్కు ఉండేవి కాదని, వారందరికీ రాజ్యాంగమే హక్కులను కల్పించిందని అన్నారు. వాళ్లందరికీ అన్యాయం చేస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటోందని ప్రజలకు వివరించారు. ప్రధాని మోడీ

మిగతా 2 లో



## తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొంటాం

రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల

మిగతా 2 లో

## కాంగ్రెస్ లో చేరిన అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ

- శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తాం
- శంకరమ్మ కుటుంబ త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాఖ్యలు

2

## పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు అలర్ట్

జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

మే 9 నుంచి తొలి దశ అడ్మిషన్లు ప్రారంభం

జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు స్టార్ట్

వివరాలను వెల్లడించిన ఇంటర్మీడియట్ బోర్డు



## పేద ప్రజలను మోదీ పట్టించుకోవట్లేదు

### పెద్ద పెద్ద కంపెనీలకు మాత్రమే ప్రధాని మోదీ సపోర్ట్ చేస్తున్నారు

### మోదీ పై ఆరోపించిన రాష్ట్ర మంత్రి సీతక్క



కొమురం భీం, మే 09 (తీన్మార్ న్యూస్): పెద్ద పెద్ద కంపెనీలకు మాత్రమే ప్రధాని మోదీ సపోర్ట్ చేస్తున్నారు, కానీ పేద ప్రజలను పట్టించుకోవట్లేదని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కొమురం భీం జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీపై

మిగతా 2 లో

## ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం

### నేటి నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల పరిశీలన

### మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం గురువారం ముగిసింది. శుక్రవారం నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం కానుంది. మే 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల

మిగతా 2 లో



# గీత దాటొద్దు

## మొదటి పేజీ తరువాయి

నేరుగా బ్యాంక్ ఖాతాల ద్వారానే ట్రాన్స్‌ఫర్ చేయాలని స్పష్టం చేసింది. అంటే మీరు ఇక రూ.20 వేలకు మించి గోల్డ్ లోన్ తీసుకున్నప్పుడు బ్యాంకు ఖాతా ద్వారానే డబ్బులు తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆదాయపు పన్ను శాఖకు అధిక మొత్తంలో జరిగే ట్రాన్సాక్షన్ల వివరాలు వెళ్తాయని గుర్తుంచుకోవాలి. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 269 ఎస్ఎస్ రూల్స్ ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్బీఐ తెలిపింది. ఈ మేరకు ఓ అడ్వైజరీ జారీ చేసింది. ఈ నియమాల ప్రకారం వ్యక్తులు గోల్డ్ లోన్ అమౌంట్ రూ.20 వేలకు మించి నగదు రూపంలో తీసుకోవడానికి లేదు. ముత్తూట్, మణప్పురం వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలన్నీ గోల్డ్ లోన్ ఇవ్వడంలో ఈ రూల్స్ పాటించాల్సి ఉంటుంది. అలాగే లోన్ తీసుకునే వారు సైతం ఈ నిబంధనలను గుర్తుంచుకోవాలి. ఒక వేళ ఈ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆర్‌బీఐ వెల్లడించింది. ఆర్బీఐ తాజా నిర్ణయంపై ముత్తూట్, మణప్పురం సంస్థలు స్పందిస్తూ.. ఈ నిర్ణయం తమ వ్యాపారాల మీద ఎలాంటి ప్రభావం చూపదని అంటున్నాయి. ఈ సందర్భంగా ముత్తూట్ ఫైనాన్స్ ఎండీ జార్జ్ అలెగ్జాండర్ ముత్తూట్ మాట్లాడుతూ.. ఆర్‌బీఐ రూల్స్ అనేవి అన్ని ఎన్‌బీఎఫ్‌సీలకు వర్తిస్తాయన్నారు. రూ.20 వేలకు మించి క్యాష్ రూపంలో ఇవ్వద్దని ఆర్‌బీఐ స్పష్టంగా చెప్పిందని.. అయితే, ఇది తమ వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపదన్నారు. ఎందుకంటే తమ కస్టమర్లకు బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని, ఇప్పటికే చాలా వరకు రియల్ టైమ్ ట్రాన్స్‌ఫర్ ద్వారానే తాము లోన్స్ మంజూరు చేస్తున్నట్లు గుర్తు చేశారు.

# బీజేపీ వాళ్లు మనకు సాంప్రదాయాలు నేర్పాలా

## మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతున్నారని, కరీంనగర్ నుంచి తీసుకొచ్చి వెంకట్రామిరెడ్డిని పోటీ చేయిస్తున్నారని అన్నారు. వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ భూములు గుంజుకున్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు రావని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దుబ్బాక ఉపఎన్నికల్లో రఘునందన్ రావు గెలిచినా ఏం చెయ్యకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని పేర్కొన్నారు. ఇప్పటికే రఘునందన్ రావు, వెంకట్రామిరెడ్డిలను చూశారు. నీలం మధుకు అవకాశం ఇవ్వండని రేవంత్ రెడ్డి కోరారు. ఇక మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇందిరా గాంధీ మెదక్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోనే ఈ ప్రాంతం అభివృద్ధి అయ్యిందని తెలిపారు. మెదక్ ఎంపీగా ఉన్నప్పుడే ఇందిరా గాంధీ చనిపోయారని చెప్పారు.

# పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు అలర్ట్

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు బిగ్ అలర్ట్. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. పదో తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. మే 9వ తేదీ నుంచి తొలి దశ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు బోర్డు బుధవారం అధికారికంగా ప్రకటించింది. మే 9వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తులను ఇంటర్ కాలేజీల్లో స్వీకరించనున్నారు. జూన్ 1వ తేదీ నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభం కానున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. కాగా, జూన్ 30వ తేదీ లోపు తొలి దశ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. అయితే పదో తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ లో ప్రవేశాలు పొందాలనుకునే వారు.. ఆన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న మార్క్స్ మెమో, ఆధార్ కార్డును తప్పని సరిగా జతపరచాలి. తాము ఎంచుకున్న కాలేజీల్లో ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తి అయిన తర్వాత కచ్చితంగా విద్యార్థులు ఒరిజినల్ మెమోతో పాటుగా టీసీని కాలేజీలో సమర్పించాలి. పదో తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. ప్రవేశాల కోసం ఎటువంటి రాత పరీక్ష నిర్వహించకూడదని ఇంటర్ బోర్డు ఆయా కాలేజీలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. విద్యార్థులు పూర్తి సమాచారం కోసం https://acadtsbie.cgg.gov.in వెబ్ సైట్ చూడవచ్చు.

# అదానీ కోసమే నరేంద్ర మోడీ పెద్ద నోట్ల రద్దు

## మొదటి పేజీ తరువాయి

పాలనలో ఆయన కొందరికే ప్రయోజనాలు అందించాలని చూస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు నిర్మూలించేంకే బీజేపీ ప్రైవేటికరణకు ఆజ్యం పోస్తోందని రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ముఖ్యంగా దళితులు, ఓబీసీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. దేశ వ్యాప్తంగా కలగణనకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పేద కుటుంబంలోని ఓ మహిళ బ్యాంక్ ఖాతాలో నెలకు రూ.8,500 చొప్పున రూ.లక్ష జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క దెబ్బతో భారత్‌తో పాటు తెలంగాణలోని పేదరికాన్ని సమూలంగా నిర్మూలిస్తామని అన్నారు. దేశ వ్యాప్తంగా 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆగస్ట్ 15 నాటికి ఉద్యోగల భర్తీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం కొత్త పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. నరేంద్ర మోడీ పాలనలో అదానీ, అబానీలకు మాత్రమే లాభం జరిగిందని ధ్వజమెత్తారు. అదానీ కోసమే నోట్ల రద్దు చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కోటీశ్వరులకు రుణ మాఫీ చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏది ఏమైనా జూన్ 4న కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం

## మొదటి పేజీ తరువాయి

వరకు పోలింగ్ జరగనుంది. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు. కాగా కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ తరపున రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిలు పోటీ పడుతున్నారు.

# హెూటళ్లలో ఉచిత త్రాగునీరు, వాష్ రూంలను కోరవచ్చు



**నిబంధనను ఉల్లంఘిస్తే సెక్షన్ 14 ప్రకారం అపరాధికి జరిమాన**
**ఫ్యాక్ట్స్ ఇన్ భారతీయ సరైన్ 1867 యాక్ట్ (తీన్మార్ దినపత్రిక)**

తీన్మార్ న్యూస్ ప్రత్యేకం (ఫ్యాక్ట్స్ ఇన్ యాక్ట్స్): సరైస్ చట్టం 1867 అనేది వినియోగదారులకు ఉచిత తాగునీరు మరియు హెూటళ్లలో వ్యక్తులకు వాష్-రూమ్‌ల వినియోగాన్ని నిర్ధారించే భారతీయ చట్టం. చట్టం ప్రకారం హెూటళ్లతో సహా ప్రయాణికుల ఆశ్రయం మరియు వసతి కోసం ఉపయోగించే ఏదైనా భవనం 'సారాయి'గా నిర్వచించబడింది. ఈ చట్టం ద్వారా ఏ వ్యక్తి అయినా నీటిని అభ్యర్థించడానికి మరియు వినియోగించడానికి లేదా అటువంటి సంస్థలలో రుసుము లేకుండా వాష్-రూమ్‌లను ఉపయోగించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టంలోని సెక్షన్ 7 (2)లో పేర్కొన్న 'ఉచిత యాక్సెస్' అనే పదం ఒక వ్యక్తి ఏ హెూటల్‌లోనైనా, ఏ సమయంలోనైనా ఈ సౌకర్యాలను అడిగేలా మరియు ఉపయోగించుకునేలా అర్థం చేసుకోవచ్చు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే, చట్టంలోని




సెక్షన్ 14 ప్రకారం అపరాధికి జరిమానా విధించవచ్చు. అతి విలాసవంతమైన సంస్థలలో కూడా నీరు మరియు పారిశుధ్యం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాటులో ఉండేలా చూసేందుకు, అతిథి సత్కారాలు మరియు ప్రయాణికుల సౌకర్యాల పట్ల భారతదేశం యొక్క నిబద్ధతకు ఈ చట్టం ప్రతిబింబం. ఇది నేటికీ ప్రజా ప్రయోజనాల కోసం కొనసాగిస్తున్న ఒక ప్రత్యేకమైన చట్టం.

# స్వేరోస్‌ను మోసం చేసిన ఆర్ఎస్పీని ఓడిస్తేనే రాజకీయాలకు విలువ

### రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆసక్తికర వ్యాఖ్యలు



నాగర్ కర్నూల్, మే 09 (తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు కేసీఆర్‌ను తిట్టారని, నేడు ఆయనకు కేసీఆర్ యుగపురుడు లాగా కన్పిస్తున్నాడని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓటర్లను చైతన్య పరిచేందుకు జాగో తెలంగాణ పేరుతో ఆకునూరి మురళి బస్సు యాత్ర చేపట్టారు. తాజాగా నాగర్ కర్నూల్‌లో జాగో తెలంగాణ బస్సు యాత్రలో భాగంగా ఆకునూరి మురళి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్‌ను ఏరకంగా మోసం చేశాడు. ఏ రకంగా రాజ్యాంగ ఫీల్డ్‌ను మోసం చేశాడు, ఏ రకంగా బహుజన వాదులను మోసం చేశాడు, ఏ రకంగా రాజ్యాధికారానికి వచ్చే కులాలతో కూడిన రాజకీయాలను మోసం చేశాడనే విషయాలను నాగర్ కర్నూల్ ప్రజలకు వివరిస్తున్నాం అని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలన ఆర్ఎస్పీకి నేడు స్వర్ణయుగం లాగా కనబడుతుందని విమర్శించారు. అది ఎంత పచ్చి అబద్ధాలు ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతున్నారని తాము ప్రజలకు చెబుతున్నామని అన్నారు. ఒక సాదాసీదా రాజకీయ నాయకుడి కంటే కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్న ఆర్ఎస్పీని ఓడించగలిగితేనే రాజకీయాలకు విలువ అని సంచలన కామెంట్స్ చేశారు. జాగో తెలంగాణ బస్సు యాత్ర ఈ నెల 11 వ తేదిన ముగుస్తోందని స్పష్టంచేశారు. మరోవైపు దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. బీజేపీ అంబానీ, అదానీలకు ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని చెప్పారు. ప్రజలు మద్యానికి, దబ్బుకు అమ్ముడుపోవద్దని ఎన్నికల సందర్భంగా పిలుపునిచ్చారు.

# క్యూఆర్ కోడ్ స్కాన్ తో ఓటరు వివరాలు

## మొదటి పేజీ తరువాయి

అందుతున్నప్పటికీ మరికొందరికి మాత్రం అందడంలేదు.

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

ఓటరు స్లిప్ అందనివారు చాలావరకు ఓటు వేయడానికి రాకుండా ఇంట్లోనే ఉండిపోతారు. అలాంటివారు ఓటరు స్లిప్ ను ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం అందుకు ఏర్పాట్లు చేసింది. ఈ స్లిప్ పై ఓటరుకు సంబంధించిన వివరాలుంటాయి. క్యూఆర్ కోడ్, ఓటరు పేరు ఉంటాయి. ఓటరు సమాచారంతో కూడిన ఈ స్లిప్ ను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈసీఐ యాప్, వెబ్‌సైట్ లేదంటే ఓటర్ హెల్ప్‌లైన్ నుంచి స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటర్ స్లిప్‌పై ఓటరు పేరు, వయసు, లింగం, అసెంబ్లీ నియోజవకవర్గం, పోలింగ్ స్టేషన్ లొకేషన్, పోలింగ్ రూం నంబర్, పోలింగ్ తేదీ, సమయంతోపాటు ఆ స్లిప్‌లో క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీన్ని స్కాన్ చేస్తే ఓటరు వివరాలు వెంటనే తెలుసుకోవచ్చు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి**

ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భారత రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని ప్రజాస్వామ్యవాదులు చెబుతున్నారు. ఆరోజు ఓటు వేయాలని, మనకు సంబంధం లేదు అని ఎవరూ ఇంట్లో ఉండొద్దని, అలా ఉంటేనే తప్పుచేసినవారిమవుతామంటున్నారు. ఓట్లు వేయడానికి ఓటర్లు చైతన్యవంతులు కావాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిస్తున్నారు. 1950కి ఎస్ఎంఎస్ చేయాలి. ఈసిఐ స్పేస్ ఓటరు ఐడిఇలా చేయగానే 15 సెకన్లలో ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది.

# కాంగ్రెస్ లో చేరిన అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ



హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో, అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొంటాం

## మొదటి పేజీ తరువాయి

సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభించారు. ఈ మధ్యనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పథకాలు షురు చేశారు. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాలు రైతుల తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. చేతికి అందొచ్చిన పంట నీట మునిగిపోవడంతో వడ్లు తడిసిపోయాయి. తడిసిన వడ్ల అమ్మకం పై ఎలాంటి దిగులు పడాల్సిన అవసరం లేదని రైతులకు మరో శుభవార్త చెప్పింది తెలంగాణ సర్కార్. తెలంగాణలో వడగండ్ల వానతో పలు ప్రాంతాల్లో పంటలు నీటమునిగిపోయాయి. దీంతో రైలుతు తడిసిన ధాన్యానికి కనీస మద్దతు ధర వస్తుందా.. రాదా.. అన్న ఆందోళనలో ఉన్నారు. తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొంటామని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్



ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మిల్లర్లు తరుగు తీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కోసం గతంలో కన్నా ఎక్కువ కేంద్రాలు తెరిచామని రైతు నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని అన్నారు. గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది ఇదే సమయానికి 13.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ ఏడాది. 24.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

తెలంగాణలో ఇటీవల అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు, పిడుగు పాటుతో చనిపోయిన వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. తెలంగాణలో తాగు నీటి కోసం 2.25 టీఎంసీల నీటిని కర్ణాటక ప్రభుత్వం ఇస్తుంది. 2019 నవంబర్ లోనే మేడిగడ్డ బ్యారేజ్ లో లోపాలు బయటపడ్డాయి. అప్పుడే ఆ లోపాలు గుర్తించి ఖాళీ చేయించి మరమ్మతులు చేయిస్తే ఇప్పుడు ఆ పరిస్తితి వచ్చి ఉండేది కాదని అన్నారు. బ్యారేజీలో నీటి నిల్వ శ్రేయస్కరం కాదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిందని అన్నారు. కమిటీ పూర్తి నివేదిక వారం రోజుల్లో రానుందని ఆ తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని అన్నారు. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక సీట్లు కాంగ్రెస్ కి వస్తాయి బీఆర్ఎస్, బీజేపీలకు గతంలో కన్నా తక్కువ సీట్లు వస్తాయని అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటిరోజు టీఎస్ ఎప్‌సెట్ పరీక్ష

*ఎస్1 సెషన్‌కు 94.3 శాతం, ఎస్2 సెషన్‌కు 94.4 శాతం హాజరు*



హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): టీఎస్ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిశాయి. తొలి రోజు 94.4 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్1 సెషన్‌కు 94.3 శాతం మంది విద్యార్థులు, ఎస్2 సెషన్‌కు 94.4 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్1 సెషన్‌లో 50,978 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 48,076 మంది హాజరయ్యారు. ఎస్2 సెషన్‌లో 50,983 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 48,152 మంది హాజరయ్యారు. అత్యధికంగా ఆదిలాబాద్‌లో 99 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా గుంటూరులో 92.4 శాతం మంది హాజరయ్యారు. మరో రెండు రోజుల పాటు ఇంజినీరింగ్ పరీక్షలు కొనసాగనున్నాయి.

# పేద ప్రజలను మోదీ పట్టించుకోవట్లేదు

## మొదటి పేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణలో పర్యటించిన ప్రధాని మోదీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ఏనాడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధిక సీట్లు సాధిస్తుందన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆమె చెప్పారు. ఈ విషయాన్ని ముందే గమనించిన బీజేపీ, బీఆర్ఎస్ తట్టుకోలేకనే కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నాయన్నారు. నిర్మల్ లో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని చేయలేదన్నారు. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలోని ఏ ప్రాంతానికి కూడా న్యాయం చేయలేదన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు మాత్రమే ప్రధాని మోదీ సపోర్ట్ చేస్తున్నారు. కానీ, బడుగు, బలహీన వర్గాలను మాత్రం పట్టించుకోవట్లేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చి పేద ప్రజలను మరింత పేదలుగా మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో కొన్ని చోట్లా కొందరు మిల్లర్ల యాజమాన్యాలు ఓవర్ యాక్షన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా ఓవరాక్షన్ చేయొద్దని ఆమె సూచించినట్లు తెలుస్తోంది. ఏదైనా సరే కొనుగోలు కేంద్రం దగ్గరనే మాట్లాడాలి. కానీ, లారీలలో ధాన్యం రైస్ మిల్లర్ దగ్గరకు తీసుకెల్లి కటింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశించారని ఆమె అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మళ్లీ ఈసీ క్రియాశీలకం ఎప్పుడు

దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం జోరుగా సాగుతోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించడమనేది కత్తి మీద సాములాంటిదే. ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో కేంద్ర ఎన్నికల సంఘం పనితీరును పరిశీలిస్తే అందులో ఎన్నో మెరుపులు, కొన్ని నిరుత్సాహం కలిగించే నిర్ణయాలూ ఉన్నాయి. ఒకప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం భారత ప్రభుత్వంలో భాగమని చాలామంది అపోహపడేవారు. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల సంఘం అధికారులు సైతం కేంద్రం మనసెరిగి ప్రవర్తించేవారు. కానీ, 1990 డిసెంబరు 12న ఆ పరిస్థితి మారిపోయింది. కారణం– ఆరోజు టి.ఎన్.శేషన్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా బాధ్యతలు చేపట్టడమే! వచ్చీ రాగానే, భారత రాజ్యాంగం ఎన్నికల సంఘాన్ని ఒక స్వతంత్ర సంస్థగా పేర్కొన్న విషయాన్ని ఆయన దేశం ముందు పెట్టారు. అంతేకాదు.. అందుకు తగినట్లుగా ఎన్నికల సంఘం పనిచేసేలా క్రియాశీలంగా పనిచేశారు 1996 డిసెంబరు 11న తన పదవీకాలం ముగిసే దాకా శేషన్ మన రాజ్యాంగానికి, ఎన్నికల సంఘానికి ఉన్న సత్తా ఏమిటో దేశానికి చూపించారు. అప్పటి నుంచే దేశంలో ఎన్నికల సంఘం అనేది ఒక వ్యవస్థ ఒకటి ఉన్నదనే నమ్మకాన్ని దేశ ప్రజలకు కలిగింది. కానీ, నేటి సార్వత్రిక ఎన్నికల్లో నాయకుల వీరంగాలు, వాటిపై ఎన్నికల సంఘం చూసీచూడనట్లు పోవటాన్ని చూస్తుంటే.. ఎన్నికల సంఘం అసలు పనిచేస్తోందా అనే అనుమానాలూ వస్తున్నాయి.పార్లమెంటరీ విధానంలో ఎన్నికలు విడదీయలేని ముఖ్యమైన అంతర్భాగం. రాజకీయాలకు నిజమైన అధికారం ఇచ్చేది ఎన్నికలు మాత్రమే. అయితే ఆ ఎన్నికలు రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామిక స్ఫూర్తితో జరిగినప్పుడే ప్రజాస్వామ్యం మనుగడలో నిలవగలుగుతుంది. అలా జరగనప్పుడు ఆ ప్రజాస్వామ్యం నిజంగా ప్రమాదంలో పడినట్టే. మన దేశంలో తొలి రెండు దశాబ్దాల్లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు దాదాపుగా లేవు. ఎన్నికలు ఎంతో స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలమది. కాలం గడుస్తున్న కొద్దీ విలువల్లో క్షీణత మొదలైంది. దీంతోపాటే అవినీతి పెరిగిపోయింది. అప్పట్లో ప్రజాపోరాటాల ద్వారా నాయకులు చట్టసభల్లో ప్రవేశించేవారు. కాలక్రమంలో నేతలు నేరుగా పార్టీ కార్యాలయాల్లోంచి ప్రత్యక్షమవుతున్నారు. అప్పట్లో ముక్కుసూటిగా, నిజాయితీగా, నిస్వార్థంగా, ప్రజాసేవే ధ్యేయంగా నాయకులకు పార్టీలకతీతంగా జనం ఓట్లేసేవారు. నేడు అలాంటి వారి గురించిన చర్చ అనేదే ప్రస్తావనకు రావటం లేదు. చట్టసభలకు ఎన్నికైన ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో దాదాపు 30 శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ఏడీఆర్ అనే సంస్థ విడుదల చేసిన నివేదికలు చెబుతున్నాయి. మరి ఇన్నిరకాల అవలక్షణాల నుంచి మన ఎన్నికల సంఘాన్ని పనిచేయకుండా చేస్తున్న శక్తులేమిటనే చర్చ నేడు జరుగుతోంది. మార్చిలో ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా సంభవించిన పరిణామం కావటంతో దేశవ్యాప్తంగా ఈ వార్తకు ప్రాధాన్యం లభించింది. దీనికి తోడు అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తి అయినందున పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆ వెంటనే కేంద్ర మరో ఇద్దరు కమిషనర్లను నియమించింది. గతంలో ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ, మోదీ ప్రభుత్వం ఈ కమిటీలో నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, ఆ స్థానంలో కేబినెట్ మంత్రిని నియమించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాన్ని సవాలు చేసేందుకు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ సుప్రీంకోర్టులో గతంలో దాఖలు చేసిన పిటిషన్ విచారణకు రాబోయే ఒక్కరోజు ముందు మోదీ ప్రభుత్వం ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించింది. ఎన్నికల సంఘాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేసిన ప్రయత్నంగా దీనిని విపక్షాలతో బాటు పలువురు సామాజిక వేత్తలు విమర్శించారు.ఇక ప్రస్తుత లోక్‌సభ ఎన్నిక ప్రచారంలో ప్రధాని మోదీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. వెంటనే ఆయన మీద ఎన్నికల సంఘం వేటు వేయటం ఖాయమని పలువురు భావించారు. ఎన్నికల సంఘం తనను ఏమీ చేయలేదనుకున్నారేమో గానీ, ప్రధాని మర్నాడు ఉత్తర ప్రదేశ్‌లో అంతకంటే ఎక్కువ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'ఇదేంటి' అంటూ దేశవ్యాప్తంగా దీనిపై గగ్గోలు పెట్టాకగానీ, ఎన్నికల సంఘం స్పందించలేదు. అసత్యాలను ప్రచారం చేసే వారిని సహించేదే లేదని, అలాంటి వ్యాఖ్యలను చూస్తూ ఊరుకోబోమనే మాటకే ఎన్నికల కమిషన్ ప్రధానాధానాధికారి రాజీవ్ కుమార్ పరిమితమయ్యారు. మనదేశంలో ఎవరు ఏ ఆహారం తినాలనేది ప్రజల వ్యక్తిగత నిర్ణయం. కానీ, ప్రధాని మోదీ 'చైత్ర నవరాత్రుల్లో మాంసం, చేపలు తింటున్నారు' అని ఎన్నికల ప్రచారం సందర్భంగా కొన్ని వర్గాల వారిని ఆక్షేపించారు. ఈ వెంటనే కాంగ్రెస్ మ్యానిఫెస్టోను చూస్తే ఆ పార్టీ నేతల మొఘల్ మానసికత అర్థమవుతుందని, అందులో తనకు ముస్లింలీగ్ సిద్ధాంతం కనిపించిందన్న ప్రధాని మాటలూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవానికి హాజరు కాని పార్టీలకు ఓటెలా వేస్తారని ప్రధాని మోదీ మొహమాటం లేకుండా ప్రచార సభల్లో ఓటర్లను అడిగారు. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేస్తున్న సమయంలో మైనారిటీలు ఎక్కువగా ఉన్న సురక్షితమైన షెల్టర్‌ను రాహుల్ గాంధీ ఎంచుకున్నారంటూ గత ఎన్నికల వేళ కూడా ప్రధాని ఎద్దేవా చేశారు. అయినా, ఈసీ ప్రధానికి ఒక హెచ్చరిక నోటీసు కూడా జారీచేయలేకపోయింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు దేశంలోని మీడియా అందరి ముందు అసత్యాలను, విద్వేష పూరిత ప్రసంగాలను కఠినంగా అణిచి పారేస్తామని చెప్పిన రాజీవ్ కుమార్ ఈయనేనా అనికూడా అనిపించింది.కేంద్ర ఎన్నికల సంఘం అసలు ఎలాంటి చర్యలు తీసుకోకుం డానూ లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రణదీప్ సూర్జేవాలా ప్రస్తుత మధుర బీజేపీ అభ్యర్థి, ప్రముఖ నటి హేమ మాలిని మీద ఏవో వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణపై రెండు రోజుల పాటు ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఆంక్షలు విధించారు. తెలంగాణలో అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణం చూపుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నిలుపుదల చేయించింది.

# పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

**– కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి**



పెబ్బేరు, మే 09(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల కేంద్రమైన రంగాపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నోడు ఆధ్వర్యంలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది, రైతుల కోసమే కొట్లాడుతుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని, తప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉపాధి కూలీలకు ప్రతీ రోజు నాలుగు వందలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, నాయకులు సాయిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పెద్దింటి రామకోటి, ఎస్సి సెల్ కార్యదర్శి దారపోగు వెంకటేష్, బెరికీ లక్ష్మణ్, పిట్ట మన్యం, పిట్ట నాగేంద్రం, పిట్ట రాములు, దాది రాములు, దాది శేఖర్, గొల్ల రాముడు, పెద్దింటి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్త తండ గ్రామ ప్రజలు









దేవరకొండ, మే 09(తీన్మార్ న్యూస్): డిండి మండలం, కొత్త తండా గ్రామ ప్రజలు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇచ్చిన హామీలన్నీ తూ,చా తప్పకుండా నెరవేరుస్తామని, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన కుందూరు రఘువీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారు మాజీ సర్పంచ్ కొర్ర సాలి, మంగ్యా నాయక్, నేనావత్ బాల్య నాయక్, పత్లవత్ మాన్య, పాత్లవత్ రవీందర్, నేనావత్తు తిరుపతి, ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, తండా నాయకులు జటావత్ గణపతి, జటావత్ శక్రు, కొర్ర రవీందర్, జటావత్ నాను, పాతులవత్ నంద, కొర్ర చంద్రు కొర్ర గుండియా, కొర్ర సోముల, రమేష్, కొర్ర రవి, నేనావత్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం



రాజాపేట, మే 09(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు నాయకత్వంలో పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో రాజపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో భాగంగా బంటు గూడెం కాలనీ దగ్గర గడపగడప ప్రచారం నిర్వహించారు. ఐదు న్యాయ గ్యారంటీలు 25 గ్యారంటీలు వివరించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, జిల్లా మండల నాయకులు మేడిశెట్టి సురేష్, అంకతి రమేష్, గొల్లైన స్వామి, గొల్లెన్ని నరసింహులు, నర్శెట్టి కనకయ్య, రా0గల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, పుల్లంగారి పోశయ్య, కిష్టయ్య యూత్ మండల్ నాయకులు శ్రీరాముల ప్రశాంత్, సిరిపంగా కర్ణాకర్, కాకర్ల భరత్, పిండి కూర భరత్, ఎన్ఎస్యుఐ నాయకులు శివకుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డినే గెలిపించాలి

**– తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**– ఎరుకల వెంకటేష్ గౌడ్ పిలుపు**





తుర్కపల్లి, మే 09(తీన్మార్ న్యూస్): భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినే అత్యధిక మెజారిటీతో గేలిపించాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశం మేరకు బుధవారం నాడు తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ముమ్మర ప్రచారం చేసిన సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తెవడంతో పాటు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే తెలంగాణా ప్రజలకిచ్చిన హామి మేరకు ఆరు గ్యారంటిల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు 2 లక్షల రూపాయల రుణ మాఫీని కూడా పద్రాగస్టులోపు మాఫీ చేస్తామని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకే త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైకునిగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవరుప్పల బాలయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధానబోయిన నవీన్,నాయకులు గాజె మల్లేశం, బైరి వెంకటేష్ గౌడ్, కోడారి పరమేష్ యాదవ్, కొండం వెంకటేష్ గౌడ్, దేవరుప్పల బాలకృష్ణ, ధ్యాన బోయిన నరేష్, ధ్యాన బోయిన ప్రవీణ్, పాల మహేష్ గౌడ్, జోగిని సిద్దు, కోడారి మల్లేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సైతం టిఆర్ఎస్ ప్రచారం



వనపర్తి ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల్ గ్రామంలో గురువారం సాయంత్రం టిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. క్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకుడైన మల్లేపల్లి మాన్నెపు రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మోసపోయారని ఏరి కోరి ఒక్కనీ తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నటు ప్రభుత్వం పనితీరు ఉంది అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించి కేసీఆర్ నీ మళ్ళీ అధికారంలోకి తెవాలని అన్నారు.

# జాలలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం







రాజాపేట, మే 09(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జాల గ్రామంలో గురువారం రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజలకు అందించడంలో విఫలమైందని వివరిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఒకసారి కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోయామని రెండోసారి అధికార ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వబోమని కెసిఆర్ ప్రకటించిన పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తు కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఠాకూర్ ప్రమోద్ సింగ్, భగత్ సింగ్, బీకాం సింగ్, కౌన్యాల నర్సిరెడ్డి, పునిరాజ్ సింగ్, వెంకటేష్, సాయిలు, దొబ్బల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి కర్నె శిరీష (బర్రెలక్క)





**– ఎన్నికల ప్రచారంలో కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**

వనపర్తి ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం లో నాగర్ కర్నూల్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి కర్నె శిరీష (బర్రెలక్క) ఎన్నికల ప్రచారంలో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ యువత ఈ మే 13 న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలి. సామాన్యులకు గ్రాడ్యుయేట్ యువ త ఓటు పై అవగాహన తీసుకురావాలి. సోషల్ వ్యక్తి గత దూషణలకు స్వస్తి పలికి ప్రజల సమస్య లపై స్పందించాలి. ప్రాంతాభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలని, ఒక్కసారి ఓటు హక్కు కోల్పోతే మళ్ళీ ఐదు సంవత్సరాల వరకు ఎదురు చూడాలని కోరారు.

# ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి బైరి వెంకటేశం నే చైర్మన్ గా నియమించాలి

**– ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి చిందు డిమాండ్**



రామన్నపేట, మే 09(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీమేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం ను నియమించాలని, అయన ద్వారానే దళితుల్లో అత్యంత వెనుకబడ్డ 57 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి చిందు డిమాండ్ చేసారు. గత పది సంవత్సరాలకు పైగా దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఉపకులాల హక్కుల కోసం మరియు వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉండాలని అన్ని ఉపకులాలను ఏకంచేసి అనేక ఉద్యమ పోరాటాలు చేసిన ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతునిచ్చి కాంగ్రెస్ గెలుపులో భాగస్వామ్య మైందన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి బైరి వెంకటేశం ని చైర్మన్ గా నియమించే విషయం పై వెంటనే స్పష్టత నివ్వాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి మద్దతు ఉ ంటుందని స్పష్టం చేస్తూ ఉపకులాల సమస్యలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని డిమాండ్ చేసారు.

# పనిలేని ఆఫీసులకు పెద్ద పెద్ద భవనాలు

**– చదువుకునే బలహీన వర్గాల విద్యార్థి, విద్యార్థినిలకు రేకుల షెడ్డులా**

**– మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక**



వనపర్తి ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): విద్యార్థినీల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈరోజు పెద్దగూడెం రోడ్ లోని డబల్ బెడ్ రూమ్ పక్కన ఒక కోళ్ల షెడ్డులో ఏర్పాటుచేసిన వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలించి అవాక్కైనా నాయకులు. వెంటనే అక్కడి నుండి తలలించి వనపర్తి లోని అనుకూలంగా భవనంలోకి తరలించాలని, గత ప్రభుత్వం వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలంలో వెంటనే నిర్మాణం చేయాలని, ప్రభుత్వం మారడంతో డబ్బులు వెనక్కి వెళ్లాయని తెలిసిందని, వాటిని వెంటనే గౌరవ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చోరవ తీసుకొని వెనక్కి తెప్పీ%శీ%చ్చి, టెండర్లు పూర్తి, చేసి భవనం కట్టించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, విష్ణు, చంద్రశేఖర్, చిన్న కురుమయ్య, జయంతి, శాంతి తదితరులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఏర్పడిన వ్యవసాయ శాఖ కళాశాలను తాత్కాలికంగా భవనం దొరకక కోళ్ల షెడ్డులో నిర్మించారని, దానికి రెండు లక్షల కిరాయి చెల్లిస్తున్నారని అదే కిరాయి పెడితే వనపర్తి లో కొత్త భవనాలు లభిస్తాయని, వనపర్తి లోని పలు భవనాలు అద్దెకుకు ఉన్నాయని కొత్త బిల్డింగు కట్టే వరకు విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని, వనపర్తి లో గత ప్రభుత్వంలో విడుదలైన నిధులను మళ్లీ తీసుకురావాలని ఎమ్మెల్యే కలెక్టర్ లను కోరారు. నిధులు రాకపోయినా, ఈ పనులు ఆగిపోయినా తక్షణమే అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటం చేస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఐక్యవేదిక సిపిఐ ప్రజా సంఘాలు మద్దతుగా ఉంటాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అవసరమైతే ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు వ్యవసాయ శాఖ మంత్రి గార్లను కూడా ఐక్యవేదిక సంప్రదిస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ జోరుగా ఇంటింటి ప్రచారం



ఆత్మకూర్, మే 09(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు లక్ష్యంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గడ్డం భీమన్న, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ పాషా, యూత్ ప్రెసిడెంట్ ఎండి షరీఫ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బిపిఎల్ రాజు, బీసీ సెల్ ప్రెసిడెంట్ కుమ్మరి ఎల్లప్ప, మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి మాసన్న ఏసు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, ఏసన్న, ఆరేపల్లి రాయలు, మిట్లమల కిష్టన్న, గాంధార్వా ఏసన్న, జీవన, టి విజయ్ కుమార్, కుమ్మరి శేఖర్, వెంకటన్న, డి రాజు, కే.ప్రదీప్ కుమార్, కావలి ఏసు, యాంకి వెంకటన్న, యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం





ఆత్మకూర్, మే 09(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం, మూలమల గ్రామంలో గురువారం రోజు మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపు మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారితో విజయం సాధిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఏ సుధాకర్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు విజయరాములు భీమన్న, గోవర్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైకా సహదేవ్, ఎంపిటిసి లక్ష్మన్న, గజేంద్ర రెడ్డి, యుగంధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గడ్డం సహదేవ్, నరేష్, ముష్టి కురుమూర్తి, తెలుగు ఆనంద్, కాశీం సిపిఐ నాయకులు సిమోష, యువ నాయకులు పి.ఆనంద్ కుమార్, ఎంకె రాము, సి.శేఖర్, సైకిల్ షాప్ శేఖర్, లాభాన్, టి.రాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**– కొత్తపల్లి గ్రామంలో ముమ్మరంగా గడప గడపకు ప్రచారం**



యాచారం, మే 09(తీన్మార్ న్యూస్): యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంది. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. కొత్తపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గురువారం రోజున భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మండల అద్యక్షులు మస్కు నర్సింహ ఆద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తిరుగుతు చేయి గుర్తు పై ఓటు వేయాలని కోరుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేసిన హామీలు వివరిస్తు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషిగా నేతలందరూ కలిసి కట్టుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండలం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కావాలి బాలయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్డి రని, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జి.నరేష్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు

**– కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి యాదగిరి గౌడ్**



వనపర్తి ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జి.నరేష్ కుమార్ రెడ్డి కి పెద్దమందడి మండలం పామిరెడ్డీ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి యాదగిరి గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమం లో నరేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకపు శివసేన రెడ్డి తనకి ఆదర్శమని, వర్తమానంలో నే కాదు భవిష్యత్తులో ఎప్పుడైనా అయ్యన గెలుపుకై సన్నసిద్ధంగా ఉంటానని తెలిపారు.

# కారుగుర్తు కు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డి ని గెలిపించండి

**– ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పిన్నంచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం**



ఆత్మకూర్, మే 09(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, పిన్నంచెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఎంపీపీ బంగారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిన్నంచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా పిన్నంచర్ల గ్రామంలో గురువారం రోజు ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బంగారు శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసినందుకు కరెంటు లేక, సాగు నీరు, త్రాగునీరు లేక తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గ్యారెంటీ ల గారడి కీ మోసపోయామని ఇప్పుడు గోస పడుతున్నారు. ఈ కాంగ్రెస్ మెడలు వంచి ఆరు గ్యారెంటీలు అమలు చేయించాలంటే పాలమూరు ఎంపీ కారుగుర్తు అభ్యర్థి మన్నె శ్రీనన్నను గెలిపించాలి. కెసిఆర్ సార్ ఉన్నన్ని రోజులు మా చెరువులు నిండుగా ఉన్నాయి. కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చింది. మేము కరువు పనికి పోతున్నాం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో 6 గ్యారెంటీలు అని మోసం చేసి కెసిఆర్ ఇచ్చే 2000 పింఛనే ఇస్తున్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ అని మాయమాటలు చెప్పారు.



ఇంతవరకు ఒక్క సిలిండర్ కూడా ఇయ్యలేదు. రైతు భరోసా 15000 ఇస్తామని ఇప్పుడు రైతు బంధు కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. ఉచిత కరెంటు అని గొప్పగా చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కరెంట్ సరిగ్గా రావడం లేదు మళ్ళీ బిల్లులు కట్టమంటున్నారు. బిజెపి ప్రభుత్వం రైతుల మోటర్లకు మీటర్ల పెట్టమన్నారు కానీ కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు అనంతరం ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అజ్జపాగ మాసన్న, సాయన్న, భరత సింహారెడ్డి, వెంకటన్న, బుచ్చన్న, వెంకటన్న, శివన్న, సత్తన్న, శ్రీనివాసులు, తదితరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి లో న్యారీ న్యాయ్ సమ్మేళన్

**– ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా**





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంటులో భువనగిరిలో సాయి కన్వెన్షన్ బైపాస్ లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో "భువనగిరి పార్లమెంటు న్యారీ న్యాయ్ సమ్మేళన్" ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా, మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు హాజరు అయ్యారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై రామన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి అద్వార్యంలో రామన్నపేట మండలం, మునిపంపుల, పల్లివాడ గ్రామంలోని మహిళా కాంగ్రెస్ గ్రామశాఖ నాయకురాళ్ళు, మహిళలు కార్యకర్తాలు, భారీ సంఖ్యలో పాల్గొనీ తరలి వెళ్లారు.

# బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘం మద్దతు



**– అధిక మెజార్టీతో గెలిపించుకుందాం పల్లగొర్ల మోదీరాందేవ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కి బీసీ సంఘాలు మద్దతు తెలిపారు. భువనగిరిలో ఎస్వీ హెూటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ కు పూర్తిమద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ 2024 లోక్సభ నియోజకవర్గ భువనగిరి పార్లమెంట్ పరిధిలో 60 శాతం పైబడి ఉన్న బీసీలు అన్ని కుల సంఘాలు ఏకతాటి పైకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలన్నారు. ఒట్టు అనే ఆయుధంతో బీసీల సత్తా నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు గతంలో ఎంపీగా పని చేసినా అనుభవం పార్లమెంట్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు బడ్జెట్లో బీసీల వాటా కోసం కొట్లాడే నాయకుడు అన్నారు. భువనగిరిలో బూర దేశంలో బీసీ ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. రాష్ట్రంలోనూ ఏకైక ఏమ్స్ బోనగిరికి తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందించిన వ్యక్తి విద్యార్థుల కోసం కేంద్రీయ విద్యాలయం పాస్పోర్ట్ సేవాకేంద్రం జాతీయ రహదారులు చేనేత పరిశ్రమలు ఫార్మా కంపెనీలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసినటువంటి వ్యక్తి బూర నర్సయ్య గౌడ్ అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండబోయిన శంకర్, కొత్తపెల్లి బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టెం మధు, సంతోష్ కుమార్, నూచి మహేష్, కొడారి వెంకటేష్, పబ్బల ఎలేషా, పూస సాయిరాం, రాపోలు వినయ్, సంజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బిజెపి ఇంటింటి ప్రచారం



ఆత్మకూర్, మే 09(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపే లక్ష్యంగా ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో బిజెపి పార్టీ 400 సీట్లు సాధిస్తుందని మళ్లీ పదేళ్లు నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని మహబూబ్నగర్ పార్లమెంటు ఎంపీగా డీకే అరుణమ్మ విజయం సాధిస్తారు అని గ్రామ అధ్యక్షులు పి విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూలమల గ్రామ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, భగవంతు రెడ్డి యువ నాయకులు బూత్ అధ్యక్షులు వల్లూరి రవి, సైక అంజి, మునిస్వామి, పానుగంటి శివ, మల్ల శ్రీధర్, బోయ ప్రభాకర్, కే శివ, ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం





యాచారం, మే 09(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో యాచారం మండలం లోని చింతపట్ల గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, మన ఊరు మన బడి స్థాపకులు మహమ్మద్ సాబేర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబేర్ మాట్లాడుతు గత 10 సంవత్సరాల నుండి చింతపట్ల లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పాల్గొన్న ఎంతో మంది జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పాల్గొన్నారు. ఇప్పుడు వివిధ స్థాయిల్లో ఉన్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ ఒక నెల రోజులు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతీ ఒక్కరు పాల్గొనవొచ్చు అని తెలిపారు. నేటి సమాజంలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించాలని, రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, ఉన్నత విద్యలో 10% రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ఈ విధంగా క్యాంప్ లు నిర్వహించి ప్రోత్సహించడం చాలా శుభపరిణామమాని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమములో నిర్వాహకులు మహ్మద్ సాబేర్, సీనియర్ క్రీడాకారులు గిరి, నరేష్, సుధాకర్, గ్రామస్తులు మధుకర్, చరణ్, మహేశ్, క్రీడాకారులు అరుణ్, పాండు, సుమధుర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు

ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుల దుర్గాప్రసాద్, గిడ్డంగులసంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర అధ్యక్షుడు జవేద్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోరిక, గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. పట్టణ ప్రాంతాల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. కాంగ్రెస్ పార్టీ వైపు కూలీలు, రైతులు, కార్మికులు,పేదలు ఉన్నారు. గత ప్రభుత్వం చేసినా అప్పుల గాడిన పెట్టె ప్రయత్నాలు చేస్తున్నాం. ఒకటో తేదీలోపు ఉద్యోగులకు జీతాలు ఇస్తూ..... అవ్వ తాతలకు పెన్షన్లు ఇస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నాము. 100రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15వ తేదీ లోపు రైతు రుణమాఫీ చేస్తాం. ముఖ్యమంత్రి తప్పకుండా అమలు చేస్తారు. తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించాము. రైతులను నిలబెట్టాలి అంటే రైతు బీమా అమలు చేయాలి. గత ప్రభుత్వం అమలు చేసిన భీమా సరిగ్గా లేదు. 70లక్షల మంది రైతులకు మేము ప్రీమియం కడుతాం. కొన్ని కండీషన్ పెట్టి మంచి ఇన్సూరెన్స్ అమలు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశాం. జూన్ నుంచి రైతు పంటలకు ఏమి జరిగిన ప్రభుత్వానిది, ఇన్సూరెన్స్ కంపెనీదే బాధ్యత. వరంగల్ సభ లో రైతు డిక్లరేషన్లో ఏమి చెప్పమో అది అమలు చేసాం. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో మంచి కంపెనీల నుంచి ఎన్నుకొని కొనుగోలు చేయాలి. ఇన్సూరెన్స్ రావాలి అంటే విత్తనాలు కొనుగోలు చేసిన రిసిప్ట్ ఉండాలి. విత్తన కంపెనిలతో మీటింగ్ ఏర్పాటు చేసి మంచి నాణ్య మైన విత్తనాలు సప్లై చేయాలని చెప్పామని అన్నారు. విత్తనాల్లో తేడా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా. రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోటుంది. జిల్లాలో రైతులు పామాయిల్ పంట పై దృష్టి పెట్టాలి. పామాయిల్ పంట తో పాటు అంతర్ పంట వేసుకొని మంచి లాభాలు పొందవచ్చు. ఈ స్వాతంత్ర దినోత్సవ రోజులోపే వైరా, లంక సాగర్ కు గోదావరి నీళ్లు తీసుకొస్తాము. నేను ఎక్కడ, ఏ పార్టీలో, ఏ పదవి లో ఉన్న ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు ఇవ్వలని ప్రయత్నాలు చేస్తున్న. రైతులకు నీళ్లు ఇస్తే డబుల్ ఆదాయం ఇస్తారు. మోడీ మాత్రం అదానికి,అంబానీలకు ఇస్తున్నారు. రైతులను మోసం చేసిన వాళ్ళు ఎవరు బాగుపడరు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘు ంరామ రెడ్డి విజయంతో ఖమ్మం ఖ్యాతి దేశంలో మారుమోగాలని అన్నారు.

# పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

**– రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మే 09(తీన్మార్ న్యూస్): పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంచాల మండలం, ఆరుట్ల గ్రామం లో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాష, రమేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీకూలీలకు వారిపని పనిచేసే ప్రదేశానికి వెళ్లి ప్రతీ ఒక్కరిని పేరు పేరున కలిసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దేశం లోని రైతు కూలీలకోసం ఆనాడు సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టి చట్టభద్రత కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు ఒక్క పక్కా ఇల్లు కట్టింది లేదు, ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జన్ దన్ ఖాతాలు తెరువమని ప్రపంచ బ్యాంక్ లో దాచుకున్న నల్ల ధనాన్ని తెచ్చి ఒక్కొక్కరి ఖాతాల్లో 15లక్షలు జమచేస్తామన్న హామీ నీటి మూటలే కదా లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన కాంగ్రెస్ పార్టీ స్థాపించిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరంచేసి నిర్వీర్యపరిచి అంబానిలకు ఆదానీలకు దేశ సంపదని దోచి పెట్టారన్నారు. దేశంలో ప్రశాంతవాతావరణం లో మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మీ మాయ మాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టికి పట్టం కట్టబోతున్నరన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం కాయమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో 14పార్లమెంట్ స్థానాలు గెలువడం ఖాయమన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో సియర్ నాయకులు మాజి సర్పంచ్ ఆనంగళ్ల యాదయ్య, మాసయ్య గాలాబ్, గుడ్డిమల్కీ చ%శీ%ద్రయ్య, వెదిరేరమణా రెడ్డి, బుగ్గరాములు, చిందం ఐలయ్య, వస్పరి కుమార్, మార సురేష్, ఎన్నుధుల సురేష్, మారలక్ష్మణ్, జంగారెడ్డి, మానుపాటి వెంకటేష్, నూకం మల్లేష్, పంబాల శివ, బుడిగేల పరమేష్, ప్రభాకర్, శ్రీకాంత్, అనిల్ రాజ్, శిశుపాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కు మద్దతుగా టాలీవుడ్

హైదరాబాద్: తెలుగు సినిమా ఇండస్ట్రీలో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే మెగాస్టార్ చిరంజీవి దాదాపు 40 సంవత్సరాల నుంచి తనదైన సేవలను అందిస్తూ సినిమా ఇండస్ట్రీలో ముందుకు దూసుకెళ్తున్నాడు. ఇక ఇలాంటి క్రమంలోనే చిరంజీవి తమ్ముడిగా ఇండస్ట్రీ కి ఎంట్రీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ కూడా సినిమా ఇండస్ట్రీలో తనదైన రీతిలో సినిమాలు చేస్తూ సక్సెస్ లను అందుకున్నాడు. ఇక ఇలాంటి క్రమంలోనే ఆయన 2014 లోనే జనసేన పార్టీని పెట్టాడు. ఇక ఇప్పుడు టిడిపి, బిజెపి లతో కలిసి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొంటున్నాడు.ఇక ఈ నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా ఆయన కాంపెనింగ్ నిర్వహిస్తూ చాలా చురుగ్గా తన పార్టీని జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం అయితే చేస్తున్నాడు. ఇక ఇలాంటి క్రమంలోనే సినిమా ఇండస్ట్రీ నుంచి ఆయనకు ఇప్పుడిప్పుడే చాలా మద్దతు అయితే అందుతుంది. ఇక ముఖ్యంగా యంగ్ హీరోలైతే పవన్ కళ్యాణ్ కి అండగా నిలుస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇక రీసెంట్ గా చిరంజీవి తన తమ్ముడు అయిన పవన్ కళ్యాణ్ కి ఓటు వేసి గెలిపించమని ఒక వీడియో బైట్ ను కూడా రిలీజ్ చేశాడు. ఇక ఇది ఇలా ఉంటే నాని కూడా పవన్ కళ్యాణ్ గెలవాలి అంటూ ఒక పోస్ట్ అయితే పెట్టాడు.ఇక వీళ్ళతోపాటుగా సాయి ధరమ్ తేజ్ కూడా పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించి ఎలాగైనా పవన్ కళ్యాణ్ ని గెలిపించాలని పవన్ కళ్యాణ్ గురించి కొన్ని మాటలు అయితే చెప్పాడు. ఇక రామ్ చరణ్ కూడా పవన్ కళ్యాణ్ కి మద్దతు గా మాట్లాడాడు. ఇక ఇప్పుడు హనుమాన్ సినిమాతో సూపర్ సక్సెస్ ని అందుకున్న తేజ సజ్జ కూడా పవన్ కళ్యాణ్ కి సపోర్టుగా "తొందరలో జరగబోయే ఒక బిగ్ డే కోసం మేము ఎదురు చూస్తున్నాం. మీరు ఎలాగైనా మమ్మల్ని తలెత్తుకునేలా చేయండి సార్" అంటూ పవన్ కళ్యాణ్ కి మద్దతు గా తను పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది.ఇక ఈ లెక్కన స్టార్ హీరోలు పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేస్తే అధికార పార్టీ నుంచి వాళ్ల సినీ కెరియర్ కి ఏదైనా ఇబ్బంది రావచ్చని వాళ్ళు ఏ రకంగానూ స్పందించడం లేదు. కానీ యంగ్ హీరోల నుంచి పవన్ కళ్యాణ్ కి మంచి మద్దతు అయితే లభిస్తుందనే చెప్పాలి?ఇక ప్రస్తుతం ఉన్న యంగ్ హీరోలు కూడా ఎవరికి భయపడకుండా ధైర్యం చేసి మరి పవన్ కళ్యాణ్ కి మద్దతు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. ఎందుకంటే పవన్ కళ్యాణ్ కి ఎవరైనా మద్దతుగా మాట్లాడితే చాలు అధికారంలో ఉన్న గవర్నమెంట్ వాళ్లని ఏదో ఒక రకంగా హింసించడం మనం చాలా సార్లు చూశాం అయిన కూడా వీళ్లు పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేయడం అంటే నిజంగా గ్రేట్ అనే చెప్పాలి?

# మే 25 వరకు దోస్త్ రిజిస్ట్రేషన్

హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2024–25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ మే 6న ప్రారంభమైంది. మే 25 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగనుంది. రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు. వెబ్ఆప్షన్లు నమోదు చేసుకున్నవారికి జూన్ 3న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 4 నుంచి 10 మధ్య సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దోస్త్ పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీచేస్తారు. మొత్తం మూడు విడతలుగా ప్రవేశాలను కల్పించనున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మే 6 నుంచి 25 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి జూన్ 3న సీట్లను కేటాయించనున్నారు. జూన్ 4 నుంచి 13 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి జూన్ 18న సీట్లను కేటాయిస్తారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 19 నుంచి 25 వరకు నిర్వహించి.. జూన్ 29న సీట్లను కేటాయిస్తారు.

'దోస్త్' మొదటి దశ ప్రవేశాలు ఇలా..

- మే 6 నుంచి 25 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.
- రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.
- విద్యార్థులకు జూన్ 3న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.
- సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 4 నుంచి 10 మధ్య సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

'దోస్త్' రెండో దశ ప్రవేశాలు ఇలా..

- రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జూన్ 4 నుంచి 13 వరకు కొనసాగనుంది.
- రెండో విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 4 నుంచి 14 వరకు అవకాశం కల్పించనున్నారు.
- విద్యార్థులకు జూన్ 18న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.
- సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 19 నుంచి 24 మధ్య సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

'దోస్త్' మూడో విడత ప్రవేశాలు ఇలా..

- ఇక చివరగా.. జూన్ 19 నుంచి మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకానుంది.
- జూన్ 25 వరకు దరఖాస్తులు సమర్పించాలి.
- చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 19 నుంచి 25 వరకు నిర్వహించనున్నారు.
- విద్యార్థులకు జూన్ 29న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.
- సీట్లు పొందిన విద్యార్థులు జులై 8లోగా సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.
- జులై 8 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

# నిస్వార్థ పరుడు జహంగీర్ ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి

**– సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ల ఆశయ్య**






భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 09(తీన్మార్ న్యూస్): పదవుల కోసం, పార్టీలను మార్చే, అవకాశ వాద రాజకీయ నాయకులను ఓడించి, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే నిస్వార్థ పరుడు జహంగిర్ ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని సిపిఎం రాష్ట్ర కమిటి పైళ్ల ఆశయ్య కోరారు. రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, గత ఈ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలిచిన నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలే తప్ప, ప్రజలకు చేసిందేమి లేదని, డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి, గెలిచిన, నాయకులు తమ ఆస్తుల రక్షణ,వ్యాపారాలు, డబ్బు సంపాదన తప్ప, ప్రజల కోసం పనిచేసే పరిస్థితి లేదని, ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గత ముప్పై ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న, జహంగీర్ కు ఓటువేసి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, రామన్నపేట మండల వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్, సిపిఎం నాయకులు బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్, ఏబూషి రవి, రెముడాల భాస్కర్, బల్లెం సత్తయ్య, నేమనంది లింగయ్య, ఆవుల శివ లింగయ్య, బెల్లం నర్సింహ, ఏబూషి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

యాచారం, మే 09(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి, మొండి గౌరెల్లి బూత్ అధ్యక్షులు వంగ కొండల్ రెడ్డి, యమ్మ మల్లేష్, గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామం లో ఇంటింటికి ప్రచారం, మొండి గౌరెల్లి గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న దాదాపు 300 వందలమంది దగ్గరకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ బలపరిచిన భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ను భారీ మేజారిటి తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదగిరి రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, కుంటి పాండు యాదవ్, మండల ఉపాధ్యాక్షులు విష్ణు రెడ్డి, కుంటి మల్లేష్, మొగిలి శ్రీకాంత్ రెడ్డి, మాధం రవి, మంతపురం మహేందర్, మొగిలి బాల్ రెడ్డి, గుడుగుంట్ల రాజశేఖర్, కట్టెల ప్రసాద్,వంగ సంజీవ రెడ్డి,తేజ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.





# బేగంపేట నాలా లో కొట్టుకు వచ్చిన రెండు మృత దేహాలు

బేగంపేట్: హైదరాబాద్ నగరంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బేగంపేట లోని నాలాలోకి రెండు మృత దేహాలు కొట్టుకుని వచ్చాయి.అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి.బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీ నీ అనుకుని కూకట్ పల్లి నాలా.అమీర్ పేట నాలాలు ప్రవహిస్తుంటాయి.అయితే వర్షాలకు ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు నాలాలో కొట్టుకుని వచ్చాయి.వీరు ప్రమాద వశాత్తూ నాలాలో పడి చనిపోయారా లేక రోడ్లపైనే వుండే మ్యాన్ హోల్స్ నీ గుర్తిం చలేక అలా అక్కడ పడిపోయి నాలా లోకి చేరుకున్నారా అన్న విషయాలు తెలియరాలేదు. మృతి చెందిన వారి వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు వుంటుందని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. తెల్లారే సరికి నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకుని రావడం తో ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వాసులు బేగంపేట పోలీసులకు సమాచారం అందించారు. బేగంపేట్ పోలీసులు, క్లూస్ టీం, జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ టీం సహకారంతో మృత దేహాలను గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. గుర్తుతెలియని మృత దేహాల క్రింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రేటర్ లో పట్టు ఎవరిది

హైదరాబాద్, : విశ్వనగరం హైదరాబాద్, రాష్ట్రంలో మూడవ వంతు జనాభా, కోటికి పైగా ఓటర్లు, 24 అసెంబ్లీ, మూడు పార్లమెంట్ స్థానాలు, అన్ని రాష్ట్రాల ప్రజలు ఉండే ఓ మినీ భారతం. తెలంగాణలో కీలకమైన గ్రేటర్ పై పట్టు సాధించడానికి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం నగరంలో రాజకీయ పరిణామాలు మారాయి. అధికార మార్పు నేపథ్యంలో లోకసభ ఎన్నికల్లో గ్రేటర్ వాసులు ఎవరిని ఆదరిస్తారు ? ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో.. అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మరింది. గతంలో భాగ్యనగరంలో మూడు ప్రధాన పార్టీలకు సమానమైన బలాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పలువురు ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, ద్వితీయ శ్రేణి లీడర్లు హస్తం కండువా కప్పుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ బలం పెరిగింది. ఈ నేపథ్యంలోనే బలమైన అభ్యర్థులను గెలుపు బరిలో దింపిన కాంగ్రెస్ భారీ విజయం కోసం వ్యూహాలు రచిస్తోంది. క్షేత్రస్థాయి ప్రచారంతో పాటు వ్యాపారులు, ఐటీ ఉద్యోగులు, కాలనీ సంఘాలు, డ్రైవర్లతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో ఎవరి పంథాలో వారు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్‌లో పట్టు పెంచుకునేందుకు ఎమ్మెల్యే దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నుంచి బరిలో దింపింది. ఇటీవల హస్తం గూటికి చేరిన మాజీమంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునీతారెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్నారు. మల్కాజ్ గిరి నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు పార్టీలో చేరడంతో స్థానికంగా పార్టీ బలపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో నగర ఓటర్లు తమకు అనుకూలంగా ఉంటారని బీజేపీ బలంగా విశ్వసిస్తోంది. బీజేపీ విజయానికి మోదీ మానియా కృషి చేస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలా ఎవరి ధీమా వారిదే అన్నట్లు పార్టీల నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మరి గ్రేటర్ ఓటర్లు ఎవరి వైపు ఉంటారో వేచి చూడాల్సిందే.

## బాచుపల్లిలో విషాదం...

హైదరాబాద్, హైదరాబాద్ సమీపంలోని బాచుపల్లిలో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న గోడ కుప్పకూలింది. ఈ నిర్మాణం సమీపంలో ఉన్న ఏడుగురు ఈ శిథిలాల్లో చిక్కుకొని ప్రాణాలు వదిలేశారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో ఈ విషాదం జరిగింది. స్థానికంగా ఓ బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారు. అందులో పని చేసేవాళ్ల కోసం ఓ షెడ్ ఏర్పాటు చేశారు. అయితే రాత్రి కురిసిన వర్షానికి ఆ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ సెంట్రింగ్ రాడ్స్ ఒరిగిపోయాయి. దీంతో అవి ఒక్కసారిగా పక్కనే కార్మికులు ఉంటున్న షెడ్‌పై పడ్డాయి. షెడ్‌లో ఉన్న వారిపై ఒక్కసారిగా స్లాబ్ సెంట్రింగ్ రాడ్లతో పడినందుకు వాళ్లెవరూ బయటకు రాలేకపోయారు. దీంతో పెను ప్రమాదం జరిగింది. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. జేసీబీల సాయంతో ఏడు మృతదేహాలను వెలికి తీశాయి. మృత్యువాత పడిన వారంతా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న కూకట్‌పల్లి ఏసీపి శ్రీనివాసరావు ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. రైజ్ డెవెలపర్స్ కన్స్ట్రక్షన్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఘటన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాచుపల్లి ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. మేడ్చల్ జిల్లా బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న గోడకూలి ఏడుగురు చనిపోవడంపై సిఎం రేవంత్ రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సిఎం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పిదం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాచుపల్లి ఘటనపైగ్ర్భాంతి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ గోడకూలి ఏకంగా ఏడుగురు కార్మికుల మృతి చెందారు. ఆరిజన్ కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన ప్రాజెక్టు సైట్‌లో ప్రమాదం జరిగింది. రిటర్నింగ్ వాల్ నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డీసీపీ శ్రీనివాసరావు చెప్పారు. భవన యజమాని అరవింద్‌రెడ్డిపై కేసు నమోదు చేశామన్నా రు. మృతులందరూ ఒడిశా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. సెంట్రింగ్ పనుల కోసం వచ్చిన కార్మికులు.. కన్స్ట్రక్షన్ సైట్‌లోనే రేకుల షెడ్డు వేసుకుని ఉంటున్నారు.

## హిందూ సమాజం ఐక్యం కావలసిన అవసరముంది

హైదరాబాద్: సనాతన హిందూ దర్మ పరిరక్షణ కు కట్టుబడే వ్యక్తులు, పార్టీలకు మాత్రమే ఓటు వేయాలని కమలనందా స్వామిజీ. గాయత్రి పీఠం శ్రీకాంతా నంద స్వామిజీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ వానర సేన ఆధ్వర్యంలో సైదాబాస్ వినయ్ నగర్ లోని శ్రీ విజయ వినాయక ఆలయం హాల్ సమావేశం నిర్వహించారు. నేతలు దేవాలయ భూములు కబ్జా చేసి తమ లబ్ధి కోసం పార్టీలు మారుతూ పదవులు వెలగ పెడుతున్నారని ఆరోపించారు. హిందు సమాజం ఐక్యంగా కావాల్సిన అవసరముందని చెప్పారు. ఓటు ప్రజాస్వామ్యం లో బ్రహ్మాస్త్రం లాంటిదని అంటూ ఓట్ చేస్తే ఏమిటి, చేయకపోతే ఏమిటని నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో దేశం విషయంలోనే కాక తమ ఇంట్లోని వారి పరిస్థితిలు తారుమారయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. అంతే గాకుండా ఇటీవల కాలంలో హింధూ సనాతన ధర్మంపై దాడులు జరిపే పార్టీలు, నాయకులు ఎక్కువైనా హిందూ ఓటర్లు పట్టించుకోకుండా వదిలేస్తే రేపు మన మనుగడకు కష్టమవుతుని చెప్పారు. హిందూ సనాతన ధర్మంపై పలు కోణాల నుంచి దాడులు జరుగుతున్నాయని పేర్కొంటూ వాటిని తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత ఉందని సద్గురు తెలిపారు. భాగ్యనగరంలో ముఖ్యంగా సనాతన ధర్మాన్ని పరిరక్షించాల్సిన భాద్యతను ప్రతి హైందవ బంధూ గుర్తెరిగి పరిరక్షించకపోతే రేపు తమ తమ సురక్షతను కోల్పోయిన వారవుతారని హెచ్చరించారు. దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్న పార్టీలకు ఓటు వేయాలని కోరారు.

# జహీరాబాద్ లో గెలుపు తంత్రం...

మెదక్: లోక్‌సభ ఎన్నికల వేళ కర్ణాటక సరిహద్దులోని జహీరాబాద్ నియోజకవర్గంలో రాజకీయం వేగంగా మారుతోంది. ఈ స్థానం నుంచి బీజేపీ తరఫున బీబీ పాటిల్, కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కార్, బీఆర్ఎస్ తరఫున గాలి అనిల్ కుమార్ బరిలో ఉన్నారు. ఈ లోక్‌సభ పరిధిలో జుక్కల్(ఎస్సీ), బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నారాయణ్ ఖేడ్, ఆందోల్ (ఎస్సీ), జహీరాబాద్(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్, ఎల్లారెడ్డి, నారాయణ్ ఖేడ్, ఆందోల్ స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా, బాన్సువాడ, జహీరాబాద్ స్థానాలు గులాబీ పార్టీ గెలుచుకుంది. కామారెడ్డి మాత్రం కమలనాథులకు దక్కింది. 2008 నియోజకవర్గాల పునర్విభజనలో ఏర్పడిన ఈ స్థానంలో మొత్తం 16,31,996 ఓటర్లుండగా, వీరిలో 7,98,220మంది పురుషులు, 8,33,718 మంది మహిళలు. 2009లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయభేరి మోగించగా, 2014, 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందింది. 2019లో ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి మదనమోహన్ రావుపై బీఆర్ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్ కేవలం 6 వేల ఓట్లతో గెలిచారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బట్టి ఈ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది. 7 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్‌కు 5,49,143, బీఆర్ఎస్‌కు 5,30,499, బీజేపీకి 1,72,166 ఓట్లు వచ్చాయి. ఇక అభ్యర్థుల విషయానికి వస్తే.. 2014,2019లో బీఆర్ఎస్ తరఫున ఎంపీగా గెలిచిన బీబీ పాటిల్ ఆ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరి ఆ పార్టీ సీటు సాధించారు. రెండుసార్లు ఎంపీగా గెలిచినా ఏనాడూ ప్రజలకు అందుబాటులో లేరనీ, ఇక్కడి సమస్యలనూ పూర్తిగా నిర్లక్ష్యం చేసి, సొంత వ్యాపారాల కోసమే సమయం కేటాయించారనే అసంతృప్తి ఇక్కడి ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరి టికెట్ సాధించటంతో ముందునుంచి బీజేపీకి పనిచేస్తున్న నేతలు ఆయనకు సహాయ నిరాకరణ చేశారు. కానీ, పార్టీ హైకమాండ్ ఆదేశాలతో వారు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. మోదీ చరిష్మా, సొంత సామాజిక వర్గమైన లింగాయత్‌లతో బాటు తెలుగు కన్నడిగుల మద్దతు ఈయనకు కలిసొచ్చే అంశాలు కాగా, తెలుగు మాట్లాడలేకపోవటం, పదేళ్లలో చెప్పుకోదగ్గ ఒక్కపనీ చేయలేని పూర్ రికార్డు ఈయనకు పెద్ద మైనస్‌గా ఉంది. ఇక కాంగ్రెస్ ఈసారి ఇదే స్థానంలో 2009లో గెలిచిన సురేష్ షెట్కార్‌ను బరిలో దించింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందనే ప్రచారం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, పథకాల ప్రభావంతో బాటు షెట్కార్‌కు మృదు స్వభావిగా, వివాద రహితుడిగా పేరుండటం, అనేక ప్రభుత్వ విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం, అన్ని పార్టీల వారితో సత్సంబంధాలు, లింగాయత్ ఓటర్లలో సానుకూల ఇమేజ్ ఉన్న సురేష్‌కు ఈ ఎంపీ సీటు పరిధిలోని ఏడు సీట్లలో నాలుగు సీట్లు కాంగ్రెస్ చేతిలోనే ఉండటం కలిసొచ్చే అంశంగా ఉంది. అయితే, ఈయన గెలిస్తే అందుబాటులో ఉండరనే ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కవిత అరెస్టు నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్‌కు ఓటువేసిన మైనారిటీలు, లింగాయత్ ఓటర్లలో మెజారిటి ఈసారి ఈయనకు మద్దతుగా నిలుస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పోల్చితే అంగబలం, అర్థబలం లేని అభ్యర్థి. అయితే ఈయన మున్నూరు కాపు వర్గానికి చెందిన వ్యక్తి కావటం, ఈ నియోజకవర్గంలో రెండున్నర లక్షల మున్నూరుకాపు ఓటర్లుండటం కలిసొచ్చే అంశం. అయితే.. పటాన్ చెరువు నియోజకవర్గానికి చెందిన ఈయనను నాన్ లోకల్ అంటూ మిగిలిన అభ్యర్థులంతా ప్రచారం చేయటం, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టు పరిణామాలు ఈయనకు ప్రతికూలంగా మారాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కోసం సీటు త్యాగం చేసిన మున్నూరు కాపు నేత బాజిరెడ్డి గోవర్ధన్, మూడు సార్లు జుక్కల్ ఎమ్మెల్యేగా గెలిచిన హన్మంత్ షిండే, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి సీనియర్లను కాదని గాలి అనిల్ కుమార్‌కు సీటు ఇవ్వటం ప్రస్తుతం పలు అనుమానాలకు తావిస్తోంది. బీజేపీ,బీఆర్ఎస్ మధ్య కుదిరిన అవగాహనలో భాగంగానే ఈ సీటులో బీఆర్ఎస్ బలహీనమైన అభ్యర్థిని రంగంలోకి దించిందనే వాదనా వినిపిస్తోంది. ఎగువ ప్రాంతంలో మంజీరానది పారుతున్నా తాగు, సాగునీటికి ఈ ప్రాంతం పూర్తిగా నోచుకోలేకపోవటం, నేటికీ చాలా ప్రాంతాల్లో తాగునీటి కోసం చెలమలు, వ్యవసాయ బావులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొనటం, మద్దతు ధర లేక చెరుకు రైతులు ఇబ్బందిపడటం, పరిశ్రమలు లేక స్థానికంగా ఉపాధి అవకాశాల్లేక యువతలో ఉన్న అసంతృప్తి, ఇక్కడి వందల గిరిజన తండాల వాసులు ఏడాదిలో ఐదు నెలలు పనుల కోసం వలస పోవాల్సి రావటం, కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాల్లోని గల్ఫ్ బాధితుల సమస్యలు, బీడీ కార్మికుల సమస్యలు వంటివి ఇక్కడ కీలక ప్రచార అస్త్రాలుగా మారుతున్నాయి.

# రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండమే....

**అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా మా మనుగడ ప్రశ్నార్థకం అయితే మానవ బాంబులమవుతాం**

**నినదించిన బీసి ల అఖిలపక్ష సమావేశం**

హైదరాబాద్ మే 9: బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ అధ్యక్షతన "రాజ్యాంగ రక్షణ– రిజర్వేషన్ల పరిరక్షణ" పై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జాతీయ పార్టీలతోబాటు ప్రాంతీయ పార్టీల నాయకులు , విద్యార్థి నాయకులు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ఉద్యమకారులు , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు తులసి శ్రీమాన్ ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా వ్యవహరించారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అనే అంశం పై వివిధ పార్టీల కు చెందిన నేతలు మాట్లాడారు.. రిజర్వేషన్ల ఎత్తివేత ఆరోపణలపై ప్రధాని స్పష్టత నివ్వాలి అనే విషయం పై వక్తలు మాట్లాడారు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్న చర్చను ప్రతిపక్షాలు నేడు జాతీయవ్యాప్తంగా కొనసాగిస్తున్న నేపథ్యంలో బీసీ ఎస్సీ ఎస్టీలు ఆందోళన చెందుతున్నారనీ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి పైన ఉన్నదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ప్రధాని మోదీని అప్పీల్ చేసారు.. రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండం అవుతుందన్నారు.. అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అని ప్రశ్నించారు.. అట్టడుగు వర్గాల అవకాశాల్ని హరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు ..మా మనుగడ ప్రశ్నార్థకం అయితే మానవ బాంబులమవుతామన్నారు. రాజ్యాంగం ద్వారా సిద్ధించాల్సిన రిజర్వేషన్ ఫలాలు నేటికీ బీసీలకు పూర్తిస్థాయిలో చెందకుండానే రిజర్వేషన్లను ఎత్తేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. నేడు అస్తవ్యస్థంగా కొనసాగుతున్న రిజర్వేషన్ వ్యవస్థ వలన దేశంలోని బీసీలు ఎస్సీలు ఎస్టీలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నా, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా చెందాల్సి ఉన్నా ఇవేవీ అమలు కాకుండానే కేవలం అగ్రవర్ణాలకు మాత్రం ఇచ్చిన రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా బీసీలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నదని స్పష్టం చేసారు.. బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణ పేదలకు అలవోకగా నీట్,ఐఐటి, యూపీఎస్సీ లాంటి పరీక్షల్లో ఉద్యోగ నియామకాల్లో లబ్ధి చేకూరుతున్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాస్త్రీయంగా, సంఖ్యా పరంగా మాజీ ఎమ్మెల్యే , మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్ వివరించారు. తదనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ , రాజ్యాంగ నిపుణులు జస్టిస్ చంద్ర కుమార్ , ప్రముఖ రాజనీతి విశ్లేషకులు ప్రొఫెసర్ హరగోపాల్ , మాజీ బీజేపీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇరావత్రి అనిల్, సమాజ్వాదీ పార్టీ తెలంగాణ అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి , సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలమల్లేష్ ,మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , సామాజిక వేత్త వీజీఆర్ నారగోని, ప్రొఫెసర్ గాలి వినోద్, బీసీ రాజ్యాధికార సమితి మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిళ ,హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కిరణ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బీజేపీ నాయకులు ఎనుగంటి రాజు , సిహెచ్ భద్ర, బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు భండారు పద్మావతి ,, బీసీ నాయకులు జక్కే వీరస్వామి , సేనాపతి తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ రిజర్వేషన్ అంశాన్ని ముట్టుకోదు.. బ్రిటిష్ చట్టాలను మార్చే అవకాశం ఉంది

**మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు జోస్యం**



న్యూ ఢిల్లీ మే 9: ఏపీలో తెలుగుదేశం పార్టీ - జనసేన- బీజేపీ కూటమి 145 సీట్లు సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు జోస్యం చెప్పారు. ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ రిజర్వేషన్ అంశాన్ని ముట్టుకోదని, బ్రిటిష్ చట్టాలను మార్చే అవకాశం ఉందని అన్నారు. రాజ్యాంగ సవరణ ఉంటుంది, అందులో రిజర్వేషన్ అంశం ఉండదని గోనె ప్రకాష్ రావు పేర్కొన్నారు. జగన్ వై నాట్ 175 అన్నాడు.. అలాంటప్పుడు ఇతరులను వేరే చోటు నుంచి ఎందుకు పోటీకి నిలబెట్టారని ప్రశ్నించారు. పొత్తు వల్ల టీడీపీకి కొంత నష్టం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర అభివృద్ధి నేతృత్వంలో జరుగుతుందని చెప్పారు. బీజేపీ జగన్ ను వదిలేసిందని అంటే అతను ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నాడని అర్థమని అన్నారు. జగన్ తన చెల్లి(షర్మిల)ని వదిలేసాడు, బాబాయిని చంపాడని విరుచుకుపడ్డారు. మంత్రి బొత్స సత్యనారాయణ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మరణం తర్వాత జగన్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సొంత చెల్లెను వదిలేసి జగన్ ఇతరులను చెల్లెలు అంటున్నాడని ఎద్దేవా చేశారు. బొత్స సత్యనారాయణను జగన్ తండ్రితో సమానం అంటున్నాడు జగన్ కు సిగ్గుందా అని ఎద్దేవా చేశారు. మంత్రి రోజా రాజశేఖర్ రెడ్డిని ఇష్టానుసారంగా తిట్టాలేదా అని ప్రశ్నించారు. దేశంలోనే ఏపీలోని వైసీపీ అవినీతి ప్రభుత్వమని అన్నారు. వందల కోట్ల రూపాయలు లిక్కర్, ఇసుక, మైనింగ్ లో సంపాదించారని విమర్శించారు.

# గుజరాత్ లో కమలానికి కష్టకాలమేనా..?

గాంధీనగర్,: పదేళ్ల క్రితం ఇదే సమయానికి "మా గుజరాతీ వాడు ప్రధానమంత్రి అవుతున్నాడు." అలాంటి ప్రచారం ఇప్పుడు లేదు. ఐదేళ్ల క్రితం నాటి జాతీయ భావం తాలూకూ ఉద్వేగం కనిపించడం లేదు. అలాగని విపరీతమైన వ్యతిరేకత లేదు. మాకేమీ చేయలేదు.. అనే నిర్లిప్త భావనా లేదు. పోలింగ్ ముగిసిన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో పలువురు ఓటర్ల నుంచి వెలువడిన భావన ఇదీ. వాస్తవానికి భారతీయ జనతాపార్టీ కి గుజరాత్ రాష్ట్రంలో బలమైన క్యాడర్ ఉంది. ఏళ్లుగా అధికారంలో ఉండటంతో అక్కడ భారతీయ జనతా పార్టీకి ఎదురన్నదే లేదు. కానీ ఈసారి ఎందుకనో సీనియర్ నాయకులు ఒకింత అసంతృప్తితో ఉన్నారు. పార్టీ జెండాలు మోసిన కార్యకర్తల్లో ఈసారి ఎందుకనో ఆ స్థాయిలో కసి చూపించలేకపోయారు. మొత్తంగా చూస్తే దేశ ప్రధానమంత్రి, హోం శాఖ మంత్రి సొంత రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ఆ పార్టీనే ప్రత్యర్థిగా నిలిచిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. 25 సంవత్సరాల నుంచి గుజరాత్ రాష్ట్రాన్ని బిజెపి పరిపాలిస్తోంది. గత పర్యాయం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచిన విధానం పట్ల ప్రజల్లో ఒకింత అసంతృప్తి ఉన్నట్టు తెలుస్తోంది. పవర్ పాలిటిక్స్ చేయడం, ప్రత్యర్థి పార్టీ నాయకులను కొనుగోలు చేయడం వంటి పరిణామాలు ప్రజల్లో హేయమైన భావాన్ని కలిగించినట్టు తెలుస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో గుజరాత్ రాష్ట్ర ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఏకపక్షంగా విజయాలను కట్టబెట్టారు. అక్కడ 26 పార్లమెంటు స్థానాలు ఉంటే.. అన్నింటిలోనూ బిజెపి అభ్యర్థులను గెలిపించారు. గత రెండు పర్యాయాలు 26 స్థానాలకు 26 గెలుచుకున్న భారతీయ జనతా పార్టీ.. ఈసారి ఎన్నికల్లోనూ అన్ని స్థానాల్లోనూ విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ద్వారా ట్రిబుల్ హ్యాట్రిక్ సాధించాలని భావించింది. అయితే మంగళవారం జరిగిన పోలింగ్ ప్రకారం చూసుకుంటే అది కష్టమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సూరత్ పార్లమెంట్ స్థానానికి సంబంధించి.. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది. స్వతంత్ర అభ్యర్థులు తప్పుకున్నారు. దీంతో ఈ స్థానం ఎన్నికలు జరగకుండానే బిజెపి ఖాతాలో చేరిపోయింది. ఇక మిగతా 26 సీట్లకు మంగళవారం ఒకేసారి పోలింగ్ జరిగింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ 24 స్థానాలలో, ఆప్ రెండు స్థానాలలో పోటీ చేశాయి. ఇక క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించిన ప్రధాన నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా.. అభ్యర్థులందరికీ ఐదు లక్షల మెజారిటీ రావాలని టార్గెట్ విధించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో అమిత్ షా గాంధీనగర్ పార్లమెంటు స్థానం నుంచి 5.57 లక్షల ఓట్లతో నెగ్గారు. ఈసారి ఆయన తన మెజారిటీని పది లక్షలకు పెంచుకున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 13 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితుల దృష్ట్యా అంత మెజారిటీ సాధ్యం కాదని సాక్షాత్తు బిజెపి నాయకులే అంటున్నారు. ఇక కేంద్ర మంత్రులు పురుషోత్తం రూపాలా, మన్ సుఖ్ మాండవియా ఆమ్రేలి, భావ్ నగర్ స్థానాల నుంచి పోటీ చేయడం ఇక్కడి కార్యకర్తలకు నచ్చలేదు. అదే విషయాన్ని బిజెపి ప్రజల దృష్టికి తీసుకెళ్తే వారు సున్నితంగా తోసిపిచ్చారు. క్షత్రియులపై పురుషోత్తం రూపాల చేసిన వ్యాఖ్యలు భారీ ఎత్తున దుమారం లేపాయి. చివరికి ఆయన క్షమాపణ చెప్పినా వారు ఊరు కోలేదు. 6.5 కోట్ల జనాభా ఉన్న గుజరాత్‌లో 12 శాతం పాటిదార్‌లు బిజెపికి జై కొట్టారనే వార్తలు వస్తున్నాయి. ఇక మిగతా ఠాకూర్లు, కోలీలు ఎటువైపు ఉన్నారనేది జూన్4న తేల నుంది. స్థూలంగా చూస్తే 2014, 2019 నాటి పరిస్థితులయితే గుజరాత్ లో లేవు

## ఓ వైపు డీకే అరుణ.. మరోవైపు వంశీచంద్ రెడ్డి...

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ , బిజెపి ఇరు వర్గాల పార్టీల నాయకులు ఎదురెదురు పడడంతో కార్యకర్తల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఒకరిని చూసి మరొకరు పోటాపోటీ నినాదాలు చేశారు. బిజెపి కార్యకర్తలు భారత్ మాతాకీ జై అంటే, జై జై కాంగ్రెస్ అంటూ మరికొందరు పోటీగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితర నేతలు కేశంపేట మండల కేంద్రంలో వంశి చంద్ రెడ్డి వెంట ప్రచారం చేస్తున్నారు. అదే సమయంలో డీకే అరుణ రోడ్డు షో అదే ప్రాంతానికి చేరుకుంది. మండల కేంద్రంలో ఇరువర్గాల కార్యకర్తలు నాయకులు ఒకే చోట చేరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# కాంగ్రెస్ సీట్ల కోసం వెతుకులాట

వరంగల్: ఎన్డీయే విజయం మొదటి మూడు విడతల్లోనే తేలిపోయిందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ సీట్లు వెతుక్కోవడానికి మైక్రోస్కోప్ కావాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. 40 ఏళ్లక్రితం దేశంలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గెలిస్తే అందులో ఒకరు వరంగల్ ఎంపీ ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళిని, రామప్ప శివుడికి దండం పెట్టుకొని ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ ప్రాంతం కాకతీయుల విజయానికి ప్రతీక అన్నారు. వరంగల్ చారిత్రాత్మకమైన సీటు అని కొనియాడారు. భావితరాల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలంటే మళ్ళీ బీజేపీ రావాలన్నారు. ఫిర్ ఎక్ బార్.. మోడీ సర్కార్ అని నినదించారు. ప్రపంచమంతా అనేక విపత్తులు ఎదుర్కుంటుందని.. దేశం దృష్టశక్తుల చేతుల్లోకి వెళ్లకూడదన్నారు. 10 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ఎలాంటి పాపలు చేసిందో ప్రజలు మరిచి పోలేదని గుర్తు చేశారు. కుంభకోణాలు.. బాంబ్ బ్లాస్టింగ్స్ కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధాన మంత్రులు అవుతారని ఎద్దేవ చేశారు. ఈ దేశాన్ని అలాంటి వారి చేతుల్లో పెడదామా..? అని ప్రశ్నించారు. ప్రతీ పార్టీకి ఒక ప్రధానమంత్రి అభ్యర్థి ఉన్నారని.. ఏడాదికి ఓ ప్రధాని చొప్పున ఉంటే ఈ దేశ భవిష్యత్ ఏమై పోతుందో ఆలోచించండని సూచించారు. ఇండియా కూటమికి చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు కోరు అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికలు అయిపోగానే కాంగ్రెస్ రుణమాఫీ వట్టి మాటే అని తెలిపారు. సనాతన ధర్మాన్ని తిడుతున్న కాంగ్రెస్ నాయకులు దేవుళ్ళ మీద ఒట్లు పెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విశ్వాసఘాతక పార్టీ అని విమర్శించారు. తెలంగాణలో విద్యుత్ కోతలు పెరిగాయన్నారు. ఇక అభివృద్ధి అయితే ఆగిపోయిందని అలాగే సర్కారు ఖజానా ఖాళీ అయిందన్నారు. ఖీఖీ ట్యాక్స్ పేరిట..తెలంగాణ ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల ఇళ్లలో నోట్ల కట్టలు బయటపడుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ దృష్టిలో రాజ్యాంగానికి విలువ లేదన్నారు. చట్టాన్ని సవరించైనా సరే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని చూస్తుందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ నాఅ, నా, ఃఅ లను విస్మరిస్తుందని ఆరోపించారు. సమ్మక్క సారక్క యునివర్సిటీ నిర్వహణ విషయంలో కాంగ్రెస్ అడ్డుపడుతుందని తెలిపారు. దళిత సామాజికవర్గానికి చెందిన రామ్‌నాథ్ కొవిద్‌ను.. రెండోసారి ఆదివాసీ?ని రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదే అని చెప్పారు.

**అంబానీ, ఆదానీ నుంచి ఎంత తీసుకున్నారు**

అంబానీ, అదానీని ఇన్నాళ్లూ విమర్శించారు.. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ విమర్శలు ఆగిపోయాయి.. అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుంది..? అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ మాటల తూటాలు పేల్చారు.. అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుందని ప్రశ్నించిన ప్రధాని మోదీ.. ఈ గుట్టలకొద్దీ డబ్బు గురించి సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. వేములవాడలో నిర్వహించిన బీజేపీ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పై విమర్శలు సంధించారు. బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఫ్యామిలీ ఫస్ట్ అంటూ పేర్కొన్నారు. రెండు పార్టీలు ఒక్కటేనని.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను అవినీతే కలుపుతోందన్నారు. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్..అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదు.. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములు అన్నారు. పీవీని కాంగ్రెస్ అవమానించింది..కాంగ్రెస్, ఃఖీూ వారి కుటుంబాల కోసమే పనిచేస్తాయి.. దేశమే ముఖ్యమని భావించే పార్టీ బీజేపీ అని మోదీ అన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావును కాంగ్రెస్ అవమానించిందని.. పీవీ భౌతికకాయాన్ని పార్టీ ఆఫీస్‌లోకి అనుమతించలేదంటూ మోదీ మండిపడ్డారు. పీవీకి తమ ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించిందని మోదీ అన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లకు గండికొట్టి.. కాంగ్రెస్ తన ఓటు బ్యాంక్‌కు ఇవ్వాలనుకుంటోందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తుందని. కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలతో ఓబీసీలకు నష్టమని మోదీ అన్నారు.

# క్షేత్రస్థాయిలో రోడ్ షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం

హైదరాబాద్, : రాష్ట్రంలో ఓ వైపు ఎండలు మండుతుండగా మరోవైపు పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఎన్నికలకు గడువు 5 రోజులు మిగిలి ఉండగా ప్రచార గడువు మరో మూడు రోజులలో ముగియనుంది. దీంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు నువ్వా, నేనా అనేలా ప్రజలలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో రోడ్ షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలిపించి ఢిల్లీకి పంపితే పార్లమెంట్‌లో తమ గళం వినిపించి సమస్యలను సత్వరవే పరిష్కరిస్తామని హామీలిస్తున్నారు. సంక్షేమపాలనతో ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు లోక్ సభ ఎన్నికలలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రాధేయపడుతుండగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి మరోమారు ఓటు వేసి హ్యాట్రిక్ అధికారాన్ని కట్టబెట్టాలని బీజేపీ ప్రజా క్షేత్రంలోకి వెళ్తోంది. ప్రగతి పాలనను కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నేతలు ఓటర్లను కోరుతున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ఆరాటపడుతున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ, కాంగ్రెస్ జాతీయ నాయకులు గ్రేటర్ పరిధిలో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి తమ పార్టీకే ఓటు వేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు. ఇక ఎంఐఎం, బీఆర్ఎస్‌తో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిగా మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల ప్రచారంపైనే ఆధారపడ్డారు. ఇంటింటికి ప్రచారం చేస్తున్నా తమ పార్టీ అగ్రనేతలతో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఎంఐఎం పూర్తిగా పార్టీ అధినేత అసదుద్దీన్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌లపైనే ఆధారపడింది. మొత్తం మీద పోలింగ్ గడువు సమీపిస్తుండగా అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచి ముందుకు సాగుతున్నాయి. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని గత రెండు పర్యాయాలుగా వరుసగా బీజేపీ గెలుస్తూ వస్తోంది. ఈ పర్యాయం కూడా గెలుపు కోసం బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరాటపడుతుండగా ఎలాగైనా రాబోయే ఎన్నికలలో కమలం పార్టీ నుంచి లష్కర్‌ను లాగేసుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రయత్నిస్తున్నాయి. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో సుమారు 40 ఏండ్లుగా ఎంఐఎం ఏకచత్రాధిపత్యంగా గెలుస్తూ వస్తోంది. ఈ ఎన్నికలలో ఎంఐఎంకు చెక్ పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ అభ్యర్థి మాధవీలత హిందూ ఓటర్లతో పాటు మైనార్టీ ఓటర్లపై కూడా దృష్టిపెట్టారు. పార్టీలకు అతీతంగా పాతబస్తీని అభివృద్ధి చేస్తామని ఓట్లడుగుతుండడంతో మైనార్టీలు కూడా ఆమె పట్ల ఆసక్తి చూపుతునట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పర్యాయం ఈ నియోజకవర్గం ఫలితం ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్ని ఓట్లు పోలవుతాయనేది చర్చనీయాంశంగా మారింది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ లది ఫెవికాల్ బంధం

కరీంనగర్: వేములవాడలో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పదేళ్లలో తన పనితనం చూసి ఈసారి ఓట్లు వేయాలన్నారు మోదీ. ఇక్కడ ఉన్న పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. వాళ్లకు ప్రజల బాగోగులు పట్టబోవని విమర్శించారు. ప్రజల తరఫున మొదటి నుంచి ఇక్కడ పోరాటాలు చేస్తోంది ఒక్క బీజేపీ మాత్రమే అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసును తొక్కిపెట్టిందని పూర్తిగా విచారణ జరపలేదన్నారు మోదీ. కాంగ్రెస్ కూడా అదే చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరంలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించిందని గుర్తు చేశారు. ఇప్పుడు దాన్ని విచారణ చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. తెలుగులో ట్రిపుల్ ఆర్ సినిమా వచ్చిందని... దాని కంటే ఇప్పుడు డబుల్ ఆర్ ట్యాక్స్ గురించి చర్చ సాగుతోందన్నారు ప్రధాని. ట్రిపుల్ ఆర్ వసూళ్ల కంటే ఎక్కువ ఈ వసూళ్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఇప్పుడు అమలు అవుతున్న ఆర్ ఆర్ ట్యాక్స్ గురించి దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోందని అన్నారు. తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు దీని గురించి మాట్లాడుకుంటున్నారన్నారు. ప్రతి పిల్లాడికి కూడా తెలుసు అన్నారు. ఇక్కడ ఆర్ అనే వ్యక్తి తెలంగాణను లూటీ చేసి ఢిల్లీలో ఉన్న ఆర్‌కు ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు తొలి ప్రాధాన్యం కుటుంబమేనన్నారు ప్రధానమంత్రి మోదీ. బీజేపీకి మాత్రం తొలి ప్రాధాన్యం దేశమే ఉంటుందని తెలిపారు.

కుటుంబ వల్ల, కుటుంబం కోసం, కుటుంబం చేత నినాదంతోనే ఈ రెండు పార్టీలు పని చేస్తాయని అన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఉన్న బొమ్మబొరుసు అన్నారు. తెలంగాణ ప్రజల కలలను రెండు పార్టీలు కాలరశాయన్నారు మోదీ. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అద్భుతాలు జరుగుతాయని అంతా భావించారు కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ వాటిని చిదిమేశారన్నారు. ఈ రెండు పార్టీలు కూడా కుటుంబ ఆస్తులు కూడబెట్టేందుకు మాత్రమే పని చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు మోదీ. వారి ఆటలను, ఆర్ పని తీరును ప్రజలు గమనిస్తున్నారని కచ్చితంగా ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు గట్టిగానే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు మోదీ. మాజీ ప్రధాని పీవీ కుటుంబాన్ని కూడా గౌరవించుకోలేదన్నారు. ఆపని చేసింది ఒక్క బీజేపీ మాత్రమే అన్నారు. ఆయన్ని గౌరవించకపోగా... తీవ్రంగా అవమానించిందని ఆరోపించారు. అంతకు ముందు వేములవాడ రాజన్నను దర్శించుకున్న ప్రధానమంత్రి మోదీ ప్రత్యేక పూజలు చేశారు. కోడెలు దానం ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. నిన్న హైదరాబాద్ చేరుకున్న ప్రధామంత్రి మోదీని మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కుటుంబం కలిసింది. పీవీకి భారత రత్న ప్రకటించనందుకు థాంక్స్ చెప్పింది. ఈ సందర్భంగా చాలా అంశాలపై మాట్లాడుకున్నట్టు మోదీ ట్వీట్ చేశారు

**= రాజన్నకు ప్రత్యేక పూజలు**

వేములవాడ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు ప్రధాని మోదీ. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈరోజు రెండు సభల్లో పాల్గొన్ని ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ఇందులో భాగంగా ముందుగా వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు బయలుదేశారు. హైదరాబాద్ రాజ్ భవన్ లో మంగళవారం బస చేసిన ప్రధాని బుధవారం బేగంపేట నుంచి వేములవాడ చేరుకున్నారు. అక్కడ ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ తరువాత ఆలయంలోని మహానందికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు కూడా పూజలు నిర్వహించినంతరం ఆలయంలో ప్రదక్షిణ చేస్తూ రాజరాజేశ్వర స్వామి గర్భాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు మోదీకి తిలకధారణ చేసి స్వామివారికి పుష్పార్చనలు నిర్వహించారు. తదనంతరం హారతి కళ్లకు అద్దుకుని మొక్కులు చెల్లించుకున్నారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు, వేద పండితులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వేద ఆశీర్వచనం అందజేశారు. ఆపై శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇక తిరుగుపయనం అయ్యే క్రమంలో క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అభివాదం చేస్తూ, వందనం చేస్తూ బయటకు వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్ లో వేములవాడ బహిరంగ సభకు బయలుదేరారు.

# నైతిక విలువలతో మీ భవితవ్యం వెలుగులు చూడాలి

**-హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ రాధికా గుప్త**



హనుమకొండ : హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 28 నుండి నిర్వహింపబడుతున్న “బాల సంస్కార్-2024 వేసవి శిబిరం నేడు 10వ రోజు ముగింపు వేడుకలతో విజయవంతమైంది. ఈ వేడుకలకు హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ రాధికా గుప్త ముఖ్య అతిథిగా హాజరై దిశా దశ నిర్దేశం చేసారు. తాను ఓ మారుమూల గ్రామ బిడ్డగా యూపీఎస్సీ సాధించడానికి రెండు సవాళ్లు ఎదుర్కొన్నానని, తమ గ్రామంలో, పెద్దగా ఆడపిల్లలు చదువుకోలేదని ఆమె చెప్పారు. అయితే, తన తల్లి ప్రోత్సాహంతో తాను చిన్న తనం నుంచే కష్టపడి చదివానన్నారు. తన చదువు తర్వాత.. ఉద్యోగం వచ్చినా.. యూపీఎస్సీ కోసం ఆ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. అయితే.. తర్వాత మళ్లీ ఉద్యోగం వస్తుందో రాదో అనే కంగారు ఉండేదని.. ఆ సవాలును ఎదుర్కొనడానికి చాలా కష్టపడ్డానని చెప్పారు. దాదాపు రెండేళ్ల పాటు..కష్టపడి తాను యూపీఎస్సీ 18వ ర్యాంకు సాధించానన్నారు. రాధికా ఐఏఎస్ గారి స్ఫూర్తిని, సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకొని మీ తల్లిదండ్రులు గర్వపడేలా నైతిక విలువలతో ఎదుగాలని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి బాలసంస్కార్ లో పాల్గొన్న చిన్నారులను కోరారు. జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డి పల్లె వాస్తవ్యులు, 2024 పద్మశ్రీ పురస్కార గ్రహీత, చిందు కళాకారుడు గడ్డం సమ్మయ్య విశిష్ట అతిథిగా హాజరు కావడం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. వీరిది కూడా ఓ మారుమూల గ్రామం, నిరుపేద కుటుంబం, చిందు యక్షగానమే వృత్తి. చదివింది కేవలం ఆరో తరగతి. తండ్రి దగ్గరి నుంచి పునికి పుచ్చుకున్న యక్షగాణ కళను, 12 వఏట చిన్ని కృష్ణుడి వేషంతో మొదలు పెట్టినట్లు, సుమారు 50 ఏళ్లుగా ఆ కళామతల్లికి సేవ చేస్తున్నట్లు, ఇప్పటివరకు ఏకంగా 19 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చినట్లు, ఆ రంగమార్తాండుడిని మెచ్చి పద్మశ్రీ పురస్కారం వెతుక్కుంటూ వచ్చి వరించినట్లు, అలాచిన్ని కృష్ణుడి నుంచి పద్మశ్రీ వరకు ఆయన ప్రస్థానం సాగిందన్నారు. ఇలా బాలసంస్కార్ ముగింపు వేడుకలో ఒకరు ఐఏఎస్, మరొకరు పెద్ద బాల శిక్ష తో కూడిన 6 వ తరగతి పరిజ్ఞానం. ఇద్దరూ మారుమూల గ్రామంనుండి ఎదిగినా నేటి బాలబాలికలకు ఆదర్శంగా ప్రత్యక్ష సాక్షులయ్యారని, సభ్యసమాజానికి అభినందనీయులయ్యారని ప్రశంసలు పొందారు. ఈ ముగింపు వేడుకలో సేవాసమితి బాధ్యులు, వాలంటీర్లు డా? రామకృష్ణ మహోదయ్, కేవిరావు, తిరుపతి రెడ్డి, సూర్య, పేట శ్రీనివాస్, బల్లా శ్రీనివాస్, విష్ణు, రాధిక, అనిత, పార్వతి, శిల్ప, వీణ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయశాంతి, బండ్లగణేష్ ఎక్కడ...?

హైదరాబాద్, : తెలంగాణ కాంగ్రెస్‌లో ఇద్దరు నేతలపై తెగ చర్చ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల ముందు వరకు తెగ హడావిడి చేసిన ఆ ఇద్దరు ఆల్ ఆఫ్ సడెన్‌గా సైలెంట్ అయిపోయారు. సినీ నేపథ్యం ఉన్న ఆ ఇద్దరూ ఎన్నికల్లో ఎంతోకొంత ప్లస్ అవుతారనుకుంటే.. ఇప్పుడు సప్పుడు చేయకుండా సైడ్ అయిపోవడం పార్టీలో విస్తృత చర్చకు దారితీస్తోంది. కాంగ్రెస్‌లోనే కాదు తెలంగాణ రాజకీయాల్లోనే విజయశాంతి, బండ్ల గణేశ్‌ది ప్రత్యేక స్థానం. స్టార్ డమ్‌తోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన విజయశాంతి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుంటే? సినీ నేపథ్యంతోపాటు తనదైన మాటతీరుతో తెలుగు రాష్ట్రాల్లోనే స్పెషల్‌గా నిలిచారు బండ్ల గణేశ్. ఈ ఇద్దరూ ఇప్పుడు కాంగ్రెస్‌లో కీలక నేతలుగానే ఉన్నారు. కానీ, ఎందుకనో పార్లమెంట్ ఎన్నికల్లో తెర ముందుకు రావడం లేదు. దీంతో ఆ ఇద్దరి పొలిటికల్ జర్నీపై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. మంచి పాపులారిటీ ఉన్న విజయశాంతి, బండ్ల గణేశ్ ఒకేసారిగా మౌనం వహించడం ఎవరికీ అంతుపట్టడంలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ విజయశాంతి.. అప్పట్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్‌లో చేరడం ద్వారా సొంత ఇంటికి వచ్చినట్లు ఉ ందంటూ కామెంట్స్ చేశారు. అప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి వీలు లేకపోవడంతో.. పార్లమెంట్ ఎన్నికల్లో విజయశాంతి పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆమెకు అవకాశం దక్కలేదు. గతంలో ఆమె పోటీ చేసి విజయం సాధించిన మెదక్ నుంచి విజయశాంతి పేరు పరిశీలిస్తారని భావించినా, అసలు ఆ ఊసే లేకపోవడంతో సైలెంట్ అయిపోయారు విజయశాంతి. ఈ కారణంగానే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి విజయశాంతి దూరంగా ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసిన విజయశాంతి. ఆ ఎన్నికల్లో పార్టీ గెలిచిన తర్వాత ఎక్కడా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలతోపాటు, ప్రభుత్వ కార్యక్రమాలకూ దూరంగానే ఉంటున్నారు. ఇప్పుడు ఆమె ఎక్కడ ఉ





న్నది? ఏం చేస్తున్నది పార్టీ పట్టించుకోడం లేదని విజయశాంతి అభిమానులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోనేత బండ్ల గణేశ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిన తర్వాత సైలెంట్ అయిన బండ్ల.. గత ఎన్నికల ముందు మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఎన్నికల ప్రచారం నుంచి? సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం వరకు తెగ హడావిడి చేశారు. గాంధీభవన్‌లో నిత్యం ప్రెస్ మీట్‌లు పెడుతూ వార్తల్లో నిలిచే వారు బండ్ల గణేశ్. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం కోసం ఎల్‌బీ స్టేడియంలోనే వేచిచూస్తానని? స్టేడియంలోనే నిద్రపోతాననే కామెంట్స్ ద్వారా వైరల్ అయ్యారు బండ్ల దీనంతటికీ కారణం నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీ దక్కించుకోడానికే అనే ప్రచారం జరిగింది. కానీ, బండ్ల గణేష్ ఆశలు నెరవేరలేదు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీపైనా కన్నేసినా ప్రయోజనం దక్కలేదు. ఫైనల్‌గా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని విశ్వప్రయత్నం చేశారు. మల్కాజ్‌గిరి లేదా ఖమ్మం నుంచి పోటీకి రెడీ అయ్యారు. మల్కాజ్‌గిరి సీటుకు ధరఖాస్తు కూడా చేసుకున్న బండ్ల గణేశ్‌కు నిరాశే ఎదురైందిసో.. మొత్తం మీద ఇప్పుడు కాంగ్రెస్‌లో సినీ నేపథ్యం ఉన్న విజయశాంతి, బండ్ల గణేశ్ కోసమే చర్చ జరుగుతోంది. ఇద్దరు నేతలు అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడి చేసి ఇప్పుడు జాడే లేకుండా పోయారు. ఈ ఇద్దరిని పార్టీ మున్ముందు ఎలా ఉ పయోగించుకుంటుందనేది వేచిచూడాలి.

# కోవర్టు క్రెడిట్ నాదే

**సంచలన కామెంట్స్ తో మల్లారెడ్డి**

హైదరాబాద్: మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.. నిజాన్ని నిర్భయంగా చెప్పడం ఆయన నైజం. మిగతావాళ్లు ఏమనుకున్నా ఆయన పెద్దగా పట్టించుకోరు. మాట్లాడిన ప్రతీ పదం వెనుక ఆయన నవ్వడం చాలామందికి అనుమానాలుంటాయి. నిజంగా అంటున్నారా? లేక కావాలనే అంటున్నారా? లేకపోతే జోష్ నింపాలని భావిస్తారా? ఇలా రకరకాల అనుమానాలు లేకపోలేదు. కాకపోతే సోషల్ మీడియాలో ట్రెండ్ అయితేనే ఆయన నోరు విప్పుతారు. మామూలుగా నిత్యం వార్తల్లోకి ఉండేందు కు పరితపిస్తారాయన. అసెంబ్లీ ఎన్నికల తర్వాత చాలామంది నేతలు కారు దిగిపోయారు. మారిన రాజకీయాలకు అనుగుణంగా వెళ్లకుంటే తమకు లైఫ్ ఉండదని భావించి జంప్ అయిపోతున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా కాంగ్రెస్, బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు జిల్లాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సెలర్ల వంతైంది. దాదాపుగా కారు పార్టీ వీకైందని షెడ్‌కి వెళ్లిందని ఆ పార్టీ నేతలే బలంగా చెబుతున్నారు. బీఆర్ఎస్‌లో ముఖ్యనేతల వ్యవహారశైలి వల్లే కారణమని దుమ్మెత్తిపోస్తున్నవాళ్లూ లేకపోలేదు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన ఎమ్మెల్యే మల్లారెడ్డి.. బీఆర్ఎస్ నుంచి చాలామంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి తానే పంపించానని ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసేసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్‌లో ఉంటూ కారు కోసం కష్టపడతారని మనసులోని మాటను బయటపెట్టారు. దీనికి సంబంధించి వీడియో వైరల్ అయ్యింది. విచిత్రం ఏంటంటే పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారాయన. మల్లన్న మాటలపై ఆ పార్టీలోని నేతలే రుసరుసలాడుతున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓడిపోతే ఎవరైనా అందులో ఉంటారా? ఈ లాజిక్‌ను మాజీ మంత్రి ఎలా మరిచిపోయారని అంటున్నారు. ఏదో కార్యకర్తల్లో హుషారు కోసం అలాగని చెప్పి ఉంటారని చెబుతున్నారు. ఇంకా నయం.. రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా తానే పంపించానని మల్లారెడ్డి అనలేదని అంటున్నారు పలువురు నేతలు. మొత్తానికి మల్లారెడ్డి వ్యాఖ్యలు విన్నవాళ్లు మాత్రం ఖుషీగా నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. ఏదో సరదాగా అన్నమాటలు కూడా ఒక్కోసారి మెడకు చుట్టుకుంటాయని పెద్దాయనకు బాగా తెలుసు. కాకపోతే మాటలతో మాయం చేయడం వెన్నతోపెట్టిన విద్య.



# ఐపీఎల్: ఆర్సీబీపై టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్... ఇరుజట్లకు కీలక మ్యాచ్

**- ధర్మశాలలో ఆర్సీబీ ఐ పంజాబ్ కింగ్స్**

**- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్**

**- ఓడిన జట్టు ఐపీఎల్ నుంచి నిష్క్రమణ!**



ఐపీఎల్ లో నేడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ కు హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల స్టేడియం ఆతిథ్యమిస్తోంది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుంది.

టోర్నీలో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ జట్లకు ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్టే. సాంకేతికంగా స్వల్ప అవకాశాలు ఉన్నప్పటికీ, అది వర్కౌట్ కావాలంటే అనేక సమీకరణాలు సహకరించాల్సి ఉంటుంది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటివరకు టోర్నీలో 11 మ్యాచ్ లు ఆడి 4 విజయాలతో ఏడో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ కూడా 11 మ్యాచ్ లలో 4 విజయాలతో ఎనిమిదో స్థానంలో ఉంది. టోర్నీ నుంచి ఇప్పటికే ముంబయి ఇండియన్స్ ఎలిమినేట్ కాగా, నేటి మ్యాచ్ లో ఓడిన జట్టు కూడా టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమిస్తుంది.

# సన్‌రైజర్స్ ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వీరబాదుడికి బద్దలైన రికార్డుల లిస్ట్ ఇదే

**- 150కిపైగా లక్ష్యాన్ని అత్యధిక బంతులు మిగిలివుండగానే ఛేదించిన జట్టుగా నిలిచిన సన్‌రైజర్స్**

**- టీ20 హిస్టరీలో తొలి 10 ఓవర్లలో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా అవతరణ**

**- ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ విధ్వంసంతో బద్దలైన 9 రికార్డులు**



ఐపీఎల్ 2024లో భాగంగా హైదరాబాద్ వేదికగా బుధవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ చిరస్మరణీయ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ విధ్వంసాన్ని లక్నో ఆటగాళ్లు ఆశ్చర్యపడుతూ చూడడం తప్ప ఏమీ చేయలేకపోయారు. ఆ రేంజ్‌లో ఊచకోత కోసిన వీరిద్దరూ ఈ మ్యాచ్‌లో పలు రికార్డులను బద్దలు కొట్టారు.

**రికార్డుల జాబితా ఇదే..**

1. టీ20 క్రికెట్‌లో 150కిపైగా స్కోరుని ఎక్కువ బంతులు మిగిలివుండగా ఛేదించిన జట్టుగా సన్‌రైజర్స్ నిలిచింది. 166 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 9.4 ఓవర్లలోనే ఛేదించింది. దీంతో ఏకంగా 62 బంతులు మిగిలి ఉన్నాయి. టీ20 క్రికెట్‌లో ఇదే అతిపెద్ద బంతుల మార్జిన్‌గా రికార్డు నమోదయింది. 2018-19 బిగ్‌బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్‌పై బ్రిస్బేన్ హీట్ జట్టు 60 బంతులు మిగిలి ఉండగానే 157 పరుగులను ఛేదించింది. ఆ రికార్డుని ఇప్పుడు సన్‌రైజర్స్ బద్దలుకొట్టింది.

2. పురుషుల టీ20 క్రికెట్‌లో 10 ఓవర్లు ముగిసే సమయానికి అత్యధిక స్కోరు చేసిన జట్టుగా సన్‌రైజర్స్ నిలిచింది. గతరాత్రి లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలో ఏకంగా 167 పరుగులు బాదింది. 2018లో నార్తాంప్టన్ షైర్‌పై వోర్సెస్టర్ షైర్ జట్టు 10 ఓవర్లలో 162 పరుగులు సాధించగా ఆ రికార్డుని సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్రేక్ చేసింది.

3. పురుషుల టీ20 క్రికెట్‌లో పవర్ ప్లేలో రెండవ అత్యధిక స్కోరు చేసిన జట్టుగా సన్‌రైజర్స్ నిలిచింది. లక్నోపై తొలి 6 ఓవర్లు ముగిసే సమయానికి జట్టు స్కోరు ఏకంగా 107పరుగులుగా ఉంది. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో కూడా సన్‌రైజర్స్ జట్టే ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లోనే ఢిల్లీ క్యాపిటల్స్‌పై తొలి 6 ఓవర్లలోనే ఏకంగా 125 పరుగులు బాది విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే.

4. ఐపీఎల్ 2024లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ జట్టు ఆటగాళ్లు ఏకంగా 146 సిక్సర్లు బాదారు. ఏ టీ20 టోర్నమెంట్‌లోనైనా ఒక జట్టు కొట్టిన అత్యధిక సిక్సర్ల సంఖ్య ఇదే. గతంలో ఐపీఎల్ 2018లో చెన్నై సూపర్ కింగ్స్ 145 సిక్సర్లు బాదింది. ఆ రికార్డు ఇప్పుడు బ్రేక్ అయ్యింది.

5. ఒక మ్యాచ్‌లో పవర్‌ప్లే రెండు జట్ల మధ్య అత్యధిక వ్యత్యాసం ఈ మ్యాచ్‌లో నమోదయింది. లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పవర్ ప్లే స్కోర్ వ్యత్యాసం 80 పరుగులుగా ఉంది. పవర్‌ప్లే హైదరాబాద్ స్కోరు 107/0, లక్నో సూపర్ జెయింట్స్ 27/2గా ఉన్నాయి.

6. ఐపీఎల్‌లో 20 లోపు బంతుల్లోనే అత్యధిక హాఫ్ సెంచరీలు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో ట్రావిస్ హెడ్ చేరారు. 20 లోపు బంతుల్లో హెడ్ 3 అర్ధ సెంచరీలు బాదాడు. జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ మాత్రమే హెడ్ సరసన ఉన్నారు. ట్రావిస్ హెడ్ 16 బంతుల్లో 2 అర్ధ సెంచరీలు సాధించడం గమనార్హం.

7. లక్నో సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ ఓపెనర్లు 17.27 రన్ రేట్‌తో 167 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఐపీఎల్‌లో 150కిపైగా పరుగుల భాగస్వామ్యంలో అత్యధిక రన్‌రేట్ కలిగివున్న పార్టనర్‌షిప్‌గా ఇది నిలిచింది.

8. ఐపీఎల్‌లో 150కిపైగా పరుగుల లక్ష్యాన్ని రెండు సార్లు 10 వికెట్ల తేడాతో గెలిచిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది.

9. లక్నో సూపర్ జెయింట్స్‌పై మ్యాచ్‌లో ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఇద్దరూ ఎదుర్కొన్న 58 బంతుల్లో ఏకంగా 30 బౌండరీలు బాదారు. ఇందులో 16 ఫోర్లు, 14 సిక్సర్లు ఉన్నాయి. పురుషుల టీ20 మ్యాచ్‌లో మొదటి 10 ఓవర్లలో అత్యధిక బౌండరీలు ఉన్నాయి. ట్రావిస్ హెడ్, అభిషేక్ భాగస్వామ్యంలో 12 సింగిల్స్, 2 టూస్ మాత్రమే ఉన్నాయి.

# ఒక్క చాన్స్ ప్లీజ్.. టీమిండియా కోచ్‌గా చేస్తా!



ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ తన మనసులో మాటను బయటపెట్టాడు. అవకాశం వస్తే టీమిండియాకు కోచ్‌గా చేస్తానని తెలిపాడు. తనకు కోచింగ్ ఇవ్వడం అంటే చాలా ఇష్టం అని వాట్సన్ చెప్పాడు. ప్రస్తుతం ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు వాట్సన్ అసిస్టెంట్ కోచ్‌గా ఉన్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు, మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ జట్టుకు అతడు హెడ్ కోచ్‌గా ఉన్నాడు. ది ఫెడరల్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో షేన్ వాట్సన్ మాట్లాడుతూ 'నేను కోచింగ్ ఇవ్వడాన్ని ఇష్టపడతా. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ క్యాపిటల్స్‌లో నాకు కోచింగ్ అవకాశం దక్కింది. ఢిల్లీలో రికీ పాంటింగ్‌కు నేను అసిస్టెంట్ (కోచ్)గా ఉండటం సంతోషం. మేజర్ లీగ్ క్రికెట్, పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో నేను కోచ్‌గా సేవలందించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే.. భారత జట్టుకు కోచ్‌గా పని చేస్తా. ఎందుకంటే సహజంగానే భారతీయ క్రికెట్‌లో ప్రతిభ, నైపుణ్యాలు పుష్కలంగా ఉంటాయి. గొప్ప ఆటగాళ్లతో పని చేయాలనేది నా ఆలోచన. అందుకు భారత జట్టు మంచి ఎంపిక' అని అన్నాడు. పాకిస్థాన్ కోచ్ పదవి రేసులో షేన్ వాట్సన్ ఉన్నాడనే వార్తలు వచ్చాయి. అయితే వాట్సన్ పాక్ జట్టుకు కోచ్‌గా వెళ్లేందుకు ఇష్టపడలేదు. ఆ పదవి చివరికి గ్యారీ క్రిస్టన్‌ను వరించింది. మరోవైపు టీ20 ప్రపంచకప్‌తో టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియనుంది. నిజానికి వన్డే ప్రపంచకప్ 2023తోనే ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగిసింది. కానీ టీమిండియా ఆసియా కప్ గెలవడం, ప్రపంచకప్ ఫైనల్ వెళ్లడంతో ద్రవిడ్ టీమ్‌పై బీసీసీఐ నమ్మకముంచి.. కాంట్రాక్ట్‌ను పొడిగించింది. ఒకవేళ భారత్ కప్ కొడితే కోచ్‌గా ద్రవిడ్‌నే కొనసాగించేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తుంది. అయితే అతడు ఒప్పుకుంటాడో లేదో.

# జాఫ్నా టు ఐపీఎల్.. సన్‌రైజర్స్ కొత్త బౌలర్ గురించి తెలుసా?

హైదరాబాద్: హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు తరపున బుధవారం జరిగిన మ్యాచ్‌లో విజయకాంత్ వియస్కాంత్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఈ కొత్త ప్లేయర్ శ్రీలంకలోని జాఫ్నాకు చెందిన క్రికెటర్. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో అతనికి అవకాశం కల్పించారు. ఈ లంక లెగ్ స్పిన్నర్‌ను.. వనిందు హసరంగ స్థానంలో తీసుకున్నారు. గాయం వల్ల హసరంగ టోర్నీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే విజయకాంత్ ఇప్పటి వరకు 33 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. దాంట్లో 42 వికెట్లు తీసుకున్నాడు. ఈ 22 ఏళ్ల కుర్ర స్పిన్నర్ ఓ అంతర్జాతీయ టీ20 కూడా ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను ఓ వికెట్ తీసుకుని 28 రన్స్ చేశాడు. ప్రస్తుతం లంక మేటి స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్ తరపున వియస్కాంత్ ఆడుతాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో అతను చట్టోగ్రామ్ ఛాలెంజర్స్ తరపున ప్రాతినిధ్యం వహించాడు.

# ఈ ఐపీఎల్ సీజన్‌లో మరో అద్భుత రికార్డు!

**- ఈ సీజన్‌లో కేవలం 13,079 బంతుల్లోనే వెయ్యి సిక్సులు**

**- అతి తక్కువ బంతుల్లో వెయ్యి సిక్సులు నమోదైన సీజన్‌గా సరికొత్త రికార్డు**

**- అంతకు మునుపు సీజన్‌లో 15,390 బంతుల్లో సిక్సుల రికార్డు**

**- 2022 ఐపీఎల్‌లో 16,269 బంతుల్లో 1000 సిక్సులు**



ఐపీఎల్ - 2024 సీజన్‌లో బ్యాటర్ల ధాటికి పరుగుల వరద పారుతోంది. ఇప్పటివరకూ వివిధ టీమ్స్ 8 మార్లు 250 పైచిలుకు స్కోర్లు సాధించాయి. ఈ క్రమంలోనే నిన్నటి ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ ఎల్ఎస్‌జీ మ్యాచ్‌లో మరో అద్భుత రికార్డు ఉనికిలోకి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ఈ సీజన్‌లో అత్యంత తక్కువ బంతుల్లో 1000 సిక్సులు నమోదయ్యాయి. కేవలం 13,079 బంతుల్లో బ్యాటర్లు ఈ ఫీట్ సాధించారు. అంతకుముందు సీజన్‌లో బ్యాటర్లు 15,390 బంతుల్లో ఈ ఫీట్ సాధించగా 2022 ఐపీఎల్‌లో 16,269 బంతుల్లో వెయ్యి సిక్సులు బాదారు.

మరో విశేషమేంటంటే..ఈ సీజన్‌లోనే పవర్ ప్లేలో అత్యధిక సిక్సులు నమోదయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన అభిషేక్ శర్మ ఐపీఎల్ 2024లో పవర్‌ప్లేలో ఏకంగా 23 సిక్సులు బాదాడు. ఇదే టీంకు చెందిన ట్రావిస్ హెడ్ ఈ సీజన్‌లోనే 23 సిక్సులు కొట్టాడు. ఇక ఐపీఎల్ 2008 పవర్‌ప్లేలో సనత్ జయసూర్య (ముంబై ఇండియన్స్) 22 సిక్సులు సాధించాడు.

మరోవైపు, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్నో జైంట్స్‌ను మట్టి కరిపించింది. అద్భుత బౌలింగ్‌తో ఎస్ఆర్‌హెచ్ బౌలర్లు లక్నో జైంట్స్‌ను కేవలం 165 పరుగులకే కట్టడి చేశారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా లేకపోవడంతో అనేక మంది తడబడ్డారు. అయితే, ఆయోష్ బదోనీ, నికోలస్ పూరన్ రాణించడంతో లక్నో జెయింట్స్ ఎస్ఆర్‌హెచ్‌కు గౌరవప్రదమైన లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

లక్ష్య ఛేదనలో ఎస్ఆర్‌హెచ్ దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఎస్ఆర్‌హెచ్ ఒక్క వికెట్ కూడా కోల్పోకుండానే కేవలం 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. ట్రావిస్ 30 బంతుల్లో 89 పరుగులు చేయగా అభిషేక్ 28 బంతుల్లో 75 పరుగులతో అజేయంగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 14 సిక్సులు బాది అత్యధిక సిక్సులు సాధించిన టీంగా నిలిచింది.

# అప్పటిదాకా కట్టడి చేసి ఆఖర్లో పరుగులిచ్చేసిన కమిన్స్... లక్నో గౌరవప్రద స్కోరు

**- ఐపీఎల్ లో నేడు సన్ రైజర్స్ ఐ లక్నో సూపర్ జెయింట్స్**

**- హైదరాబాదులో మ్యాచ్**

**- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో జట్టు**


**- 20 ఓవర్లలో 4 వికెట్లకు 165 పరుగులు**



లక్నో సూపర్ జెయింట్స్ తో మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 19వ ఓవర్ కు స్ఫూర్తిదాయక బౌలింగ్, ఫీల్డింగ్ ప్రదర్శన కనబర్చింది. అయితే ఆఖరి ఓవర్ బౌలింగ్ చేసిన సన్ రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ ధారాళంగా పరుగులు ఇచ్చేశాడు. లక్నో ఇన్నింగ్స్ లో 20వ ఓవర్ విసిరిన కమిన్స్ 19 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ ఓవర్లో లక్నో బ్యాటర్లు 4 ఫోర్లు కొట్టారు. మొత్తమ్మీద లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 165 పరుగులు చేసింది.

ఓ దశలో లక్నో జట్టు 11.2 ఓవర్లలో 66 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, ఆయుష్ బదోనీ, నికొలాస్ పూరన్ జోడీ అద్భుతంగా ఆడి జట్టును ఆదుకుంది. వీరిద్దరూ ఐదో వికెట్ కు అజేయంగా 52 బంతుల్లోనే 99 పరుగులు జోడించడం విశేషం. బదోనీ, పూరన్ ధాటిగా ఆడడంతో సన్ రైజర్స్ ఆఖరి 5 ఓవర్లలో ఏకంగా 63 పరుగులు సమర్పించుకుంది. బదోనీ 30 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో 55 పరుగులు (నాటౌట్) చేయగా, పూరన్ 26 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్ తో 48 పరుగులు (నాటౌట్) సాధించాడు. అంతకుముందు, కెప్టెన్ కేఎల్ రాహుల్ 29 పరుగులు, కృనాల్ పాండ్యా 24 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. ఓపెనర్ క్వింటన్ డికాక్ (2) తన పేలవ్ ఫామ్ ను కొనసాగిస్తూ మరోసారి త్వరగా అవుటయ్యాడు. స్టొయినిస్ (3) కూడా క్రీజులో ఎక్కువసేపు నిలవలేకపోయాడు. సన్ రైజర్స్ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2, పాట్ కమిన్స్ 1 వికెట్ తీశారు.


# లక్నోపై హైదరాబాద్ ఘన విజయం



ఐపీఎల్‌లో భాగంగా బుధవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఓపెనర్ రాహుల్ 29 పరుగులు చేశాడు. కృనాల్ పాండ్య రెండు సిక్సర్లతో 24 పరుగులు సాధించాడు. చివర్లలో నికోలస్ పూరన్ 26 బంతుల్లో 48 (నాటౌట్), అయూష్ బడోని 55 (నాటౌట్) చెలరేగి ఆడడంతో లక్నో మెరుగైన స్కోరును నమోదు చేసింది.

హైదరాబాద్ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 4 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 9.4 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా నష్టపోకుండానే లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగి పోయారు. దూకుడగా ఆడిన హెడ్ 30 బంతుల్లోనే 8 సిక్సర్లు, 8 ఫోర్లతో 89, అభిషేక్ 28 బంతుల్లోనే ఆరు సిక్సర్లు, 8 బౌండరీలతో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. దీంతో మరో 62 బంతులు మిగిలివుండగానే మ్యాచ్‌ను సొంతం చేసుకుని నయా రికార్డు నెలకొల్పింది.

# సిక్సర్ల వీరుడి బాలీవుడ్ ఎంట్రీ .. నయా ఆల్బమ్ టీజర్ వైరల్



ఐపీఎల్‌లో సిక్సర్ల వీరుడిగా పేరొందిన ఆండ్రూ రస్సెల్ కొత్త అవతారమెత్తాడు ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో దంచికొడుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ తాజాగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు.

**గాయకుడు, నటుడిగా రస్సెల్ ఓ ఆల్బమ్‌లో నటించాడు.**

'చిన్నారి పెండ్లి కూతురు', 'ఉయ్యాల జంపాల' ఫేమ్ అవికా గోర్‌తో రస్సెల్ నటించిన ఈ పాట టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ వీడియో చూసినవాళ్లంతా వావ్ రస్సెల్ నీలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు పెడుతున్నారు.

రస్సెల్, అవికా కలిసి నటించిన 'లడికీ తు కమాల్' కి ఆల్బమ్‌ను గురువారం విడుదల చేశారు. అందులో రస్సెల్ లుంగీ కట్టుకొని చక్కని డాన్స్‌తో ఆకట్టుకోగా.. అవికా నీలి రంగు చీరలో మెరిసిపోయింది. ఇంకేముంది ఈ వీడియో క్షణాల్లో వైరల్ అయింది.

**'లడికీ తు కమాల్' ఆల్బమ్‌లో రస్సెల్, అవికా..**

క్రీజులోకి రావడమే ఆలస్యం బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడే రస్సెల్‌కు బాలీవుడ్ పాటలంటే పిచ్చి. తమ జట్టు సహ -యజమాని షారుక్ ఖాన్ 'డుంకీ' సినిమాలోని 'లుట్ పుట్ గయా' పాటను తరచూ రస్సెల్ హమ్ చేస్తుంటాడు. బాలీవుడ్‌పై ఉన్న క్రేజ్‌తో రస్సెల్ కొత్త ఆల్బమ్ చాన్స్ కొట్టేశాడు. గతంలో విండీస్ మాజీ ఆటగాళ్లు క్రిస్ గేల్, డ్వేన్ బ్రావోలో సైతం బాలీవుడ్ షో, ఆల్బమ్స్‌లో సందడి చేసిన విషయం తెలిసిందే.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**